# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

నిజం News — Voice of Truth

సూర్యాపేట | గురువారం | 03-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 37 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### అప్పుడు కెప్టెన్ ని... ఇప్పుడు కాదు...

ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఆటగాళ్లలో ఒకడైన రోహిత్ శర్మ, ముంబయి ఇండియన్స్ జట్టులో తన పాత్ర అనేక సీజన్లుగా ఎలా మారిందో వివరించాడు. జట్టును విజయపథంలో నడిపించడం నుంచి కొత్త పాత్రలకు అలవాటు పడడం వరకు తన అనుభవాలను పంచుకున్నాడు. ముంబయి ఇండియన్స్ తరఫున తాను ప్రస్థానం..



## అటవీ చట్టానికి లోబడి చర్యలు తీసుకోవాలి

- కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలన్న కేంద్రం
- వాస్తవ నివేదిక వివరాలను, తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో ఇవ్వాలన్న కేంద్రం
- కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్,ఏప్రిల్2,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి ప్రాంతంలో గల భూముల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. 400 ఎకరాల భూములను పరిరక్షించాలంటూ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని బీజేపీ ఎంపీలు పార్లమెంటు ఉభయ సభల్లో సైతం లేవనెత్తారు. కంచ గచ్చిబౌలి భూములపై వాస్తవ నివేదికను పంపాల్సిందిగా తెలంగాణ అటవీ శాఖను తాజాగా కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది. ఈ నేపథ్యంలో న్యాయస్థానాల తీర్పులను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని, అటవీ చట్టాలకు లోబడి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని ఈ భూమికి సంబంధించిన వాస్తవ నివేదిక వివరాలను, తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో సమర్పించాలని కేంద్రం పేర్కొంది.

# రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి...


- జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా
- బీసీల గొంతును వినిపించడానికే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది కాంగ్రెస్ నిర్ణయమన్న ముఖ్యమంత్రి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరు గర్జన జిల్లా నుంచి భారీగా తరలి వచ్చిన బీసీ శ్రేణులు
- బీసీ రిజర్వేషన్ల పెంపు 42 శాతం ఆమోదించకపోతే మోదీ పై యుద్ధం తప్పదు

హైదరాబాద్,ఏప్రిల్2,(నిజం చెపుతాం) స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలంటే జనాభా లెక్కలు తేలాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా ఎంత ఉందో తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి వీలులేదని కోర్టులు స్పష్టం చేశాయని ఆయన గుర్తు చేశారు. జనగణనతో పాటు కులగణనను కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది తమ పార్టీ విధానమని ఆయన స్పష్టం చేశారు. బీసీలను బలపర్చాలనే ఆలోచన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి లేదని ఆయన విమర్శించారు. దేశంలో జనగణనతో పాటు కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు.



## జపాన్‌లో భూకంపం..

### రిక్టర్ స్కేలుపై 6.0 తీవ్రత నమోదు

- జపాన్ లోని క్యుషు ప్రాంతంలో ప్రకంపనలు
- స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7.34 గంటలకు ప్రకంపనలు
- ప్రస్తుతానికి ఎలాంటి నష్టం లేదన్న అధికారులు

ఏప్రిల్2,(నిజం చెపుతాం) జపాన్‌లోని క్యుషు ప్రాంతంలో ఇవాళ భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7.34 గంటలకు ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై ఈ భూకంపం తీవ్రత 6.0గా నమోదైంది. దేశంలో సంభవించే భారీ భూకంపాల నష్టాలపై ప్రభుత్వ నివేదిక విడుదలైన కొద్ది రోజులకే భూకంపం చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ భూకంపం ప్రస్తుతానికి ఎలాంటి నష్టం కలిగించలేదని అధికారులు తెలిపారు. ఎలాంటి సునామీ హెచ్చరికలు లేవని వెల్లడించారు. అయితే ఈ భూకంప ప్రభావం జపాన్ రాజధాని టోక్యో వరకు కనిపించింది.

# వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులకు స్థానం లేదు..

### - లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ..

- వక్ఫ్ బోర్డు చట్టం సవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ
- కొందరు కావాలనే ముస్లింలను రెచ్చగొడుతున్నారన్న అమిత్ షా
- సవరణ బిల్లులో అభ్యంతరకర నిబంధనలేవీ లేవని స్పష్టీకరణ



న్యూఢిల్లీ,ఏప్రిల్2,(నిజం చెపుతాం) నేడు వక్ఫ్ చట్ట సవరణ బిల్లు-2025ను కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టింది. ఈ కీలక బిల్లుపై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సభలో చర్చకు అనుమతించారు. విపక్ష సభ్యుల అభ్యంతరాలు... కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీటైన సమాధానాలు... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా రూలింగ్స్ తో చర్చ వాడీవేడిగా సాగుతోంది. చర్చ సందర్భంగా రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీకి చెందిన ఎన్.కె. ప్రేమచందన్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తుతూ, ఇక్కడ (లోక్ సభలో) ఒరిజినల్ బిల్లుపై చర్చించడం లేదని ఆక్షేపించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీకి బిల్లులో కొత్త నిబంధనలను చేర్చే అధికారం ఉందా? అని ప్రశ్నించారు.రూల్ 81ని సస్పెండ్ చేయకపోతే లోక్‌సభకు కూడా కొత్త నిబంధనలను చేర్చే అధికారం లేదని ఆయన వాదించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ సవరణలను సిఫార్సు చేయగలదు కానీ నేరుగా కొత్త నిబంధనలను చేర్చలేదని ప్రేమచందన్ స్పష్టం చేశారు.

దీనికి సమాధానంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటూ, ప్రతిపక్షాల డిమాండ్ మేరకే బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపామని గుర్తు చేశారు. కమిటీ తన అభిప్రాయాలను తెలియజేసిందని, వాటిని క్యాబినెట్ సమీక్షించి ఆమోదించిందని చెప్పారు.ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు.అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మాట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్ధర్ రచించిన 'పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం' అనే ప్రామాణిక గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటాయని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు.

## నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను..

### - వైసీపీ అధినేత జగన్

- తాడేపల్లిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం
- విలువలు, విశ్వసనీయతను నమ్మే వ్యక్తిని నేను అంటూ జగన్ ప్రసంగం
- పార్టీ కూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నానని వెల్లడి



ఏప్రిల్2,(నిజం చెపుతాం) వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వ ఆగడాలను ధైర్యంగా ఎదుర్కొన్నారంటూ వారిని ఆయన అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను" అని స్పష్టం చేశారు"ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హాట్సాఫ్. మొత్తం 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యకర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానాల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ..

## ఆదిలాబాద్ విమానాశ్రయానికి కేంద్రం ఉత్తర్వులు జారీ

- ఇటీవల మామునూరు విమానాశ్రయానికి కేంద్రం అనుమతి
- ఆదిలాబాద్ జిల్లాతో పాటు తెలంగాణ ప్రజలకు శుభవార్త అన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- రాష్ట్రంలో మరో విమానాశ్రయానికి భారత వాయుసేన అనుమతి మంజూరు

2



## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

- రాయితీ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు
- నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు అవకాశం
- ఎల్ఆర్ఎస్ రుసుమును 25 శాతం రాయితీతో చెల్లించేందుకు అవకాశం

లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ రాయితీ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.ఎల్ఆర్ఎస్ రుసుమును 25 శాతం రాయితీతో చెల్లించేందుకు మార్చి 31వ తేదీ వరకు మొదట గడువు ఇచ్చింది.

## 400 ఎకరాలను ధ్వంసం చేస్తుంటే హైడ్రా, రంగనాథ్ ఎక్కడ?

- కేసీఆర్ హరిత హారం చేస్తుంటే కాంగ్రెస్ హరిత సంహారం చేస్తోందని ఆగ్రహం
- విద్యార్థులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారన్న జగదీశ్ రెడ్డి
- బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అడ్డుకోవచ్చని స్పష్టీకరణ

హైదరాబాద్,ఏప్రిల్2,(నిజం చెపుతాం) కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వం ధ్వంసం చేస్తుంటే హైడ్రా, కమిషనర్ రంగనాథ్ ఎక్కడకు వెళ్లారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. హెచ్‌సీయూ పరిధిలో మూడు చెరువులు ఉన్నాయని, చెరువులను కాపాడతామని చెబుతున్న హైడ్రా ఎక్కడకు వెళ్లిందని ప్రశ్నించారు. కేసీఆర్ హరితహారం చేస్తే, రేవంత్ రెడ్డి హరిత సంహారం చేస్తున్నారని




ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరుతో ఆ ప్రాంగణంలోని జంతువులు చిత్రహింసలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు.

# ఆదిలాబాద్ విమానాశ్రయానికి ఉత్తర్వులు జారీ

తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. ఆదిలాబాద్ విమానాశ్రయానికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదివరకే మామునూరు విమానాశ్రయానికి కేంద్రం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. తాజాగా, రాష్ట్రంలో మరో విమానాశ్రయానికి భారత వాయుసేన అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరికీ ఇది శుభవార్త అని ఆయన పేర్కొన్నారు. ఇంతకుముందు మామునూరు విమానాశ్రయానికి అనుమతులు సాధించిన తెలంగాణ ప్రభుత్వం, ఇప్పుడు ఆదిలాబాద్ విమానాశ్రయానికి కూడా అనుమతులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆరు నెలల వ్యవధిలోనే రెండు విమానాశ్రయాలకు అనుమతులు రావడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన విజయమని అన్నారు. ఈ విమానాశ్రయాన్ని పౌర విమానాలు, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించినట్లు మంత్రి తెలిపారు. అవసరమైన భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించాలని అధికారులు లేఖలో సూచించారని వెల్లడించారు. తెలంగాణలో విమానాశ్రయాల అనుమతుల మంజూరుకు సహకరిస్తున్నందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# పేదవాడి ఇంటికి సన్న బియ్యం పథకం ప్రజా పాలనకు నిదర్శనం

## - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 2,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గం అంతా అమలవుతుందని సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజాపాలనకు నిదర్శనమని తెలిపారు. పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలియజేశారు. ప్రజలందరి కోరికలకు అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రజాపాలన చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ పై అవగాహన పెంచుకోవాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 02(నిజం చెపుతాం)బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) విధానాలు, నూతన ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ చర్యలు, పరిశ్రమలకు ఇచ్చే సర్టిఫికెట్లు,వినియోగ దారులకు లభించే ప్రయోజనాలను తెలియజేయడానికి బీఐఎస్ చేపట్టిన అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులను కలిసి బ్రోచర్లు అందజేయడం జరిగిందని క్యాట్కో రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య,జిల్లా బాధ్యులు కొడారి వెంకటేష్ లు తెలిపారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ...బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్), ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం - మార్చి15 -2025 తర్వాత మార్చి16 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికారులను కలిసి "క్వాలిటీ కనెక్ట్ క్యాంపేయిన్7.0" పై అవగాహన కల్పిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల క్లబ్ లో సభ్యులు తోట సాయి ప్రణీత్,ఆకోజు విరాట్ లు పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి



రాజపేట,ఏప్రిల్2(నిజంచెపుతాం) ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో శివాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే పాల్గొని అభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి చంద్రశేఖర్ వేద ఆశీర్వచనం అందజేయగా ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డిని సన్మానించి, స్వామి వారి ఫోటో, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్, మండల సెక్రెటరీ జనరల్ భాస్కర్ గౌడ్, సాగునీటి సాధన జేఏసీ కన్వీనర్ జశ్వంత్, కోరుకొప్పుల వెంకటేష్ గౌడ్, మేక వెంకటేశ్వర రెడ్డి, గోపగాని యాదగిరి గౌడ్,ఠాకూర్ ధర్మేందర్ సింగ్,రెడ్డబోయిన రాజు,చెరుకు కనకయ్య,వరిమడ్ల బాలకృష్ణ,గంధమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నెలకొన్న పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించాలి
## - మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి
## - సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్





మోటకొండూరు: ఏప్రిల్ 02(నిజం చెపుతాం)సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మోటకొండూరు మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మండల తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున లబ్ధిదారులతో మహా ధర్నా ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. మండల డిప్యూటీ తాహాసిల్దార్ వేములపల్లి జయలక్ష్మికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ మహా ధర్నాకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ...మోటకొండూరు మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ మండలాల పునర్విభజన వల్ల పాలన వికేంద్రీకరణ జరిగి అభివృద్ధిలో సమతుల్యం వేగవంతమైన మార్పు వస్తుందని ప్రజలు ఆశించారని కానీ చిత్తశుద్ధి లేని పాలకుల వైనం వల్ల ప్రజలు ఆశించిన ఫలితాలు అందకపోవడం పాలకుల వైఫల్యాలు మూలంగా జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఇప్పటికే అనేక గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పెండింగ్ సమస్యలు అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు, మంచినీరు,బీటి రోడ్ల,లింకు రోడ్ల సమస్యలు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించకపోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు, మరుగు దొడ్లు,వృద్ధాప్య, వితంతు,పెన్షన్ వెంటనే అందించి ఇబ్బందులు లేకుండా చూడాలని సిపిఎం పార్టీ అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించి కొన్ని సమస్యలు సాధించగలిగిందని అయినా పాలకుల మొద్దు నిద్ర వల్ల సాగు త్రాగునీరు,విద్య,వైద్యం భూ సమస్యలు వేతనాలు రహదారులు డ్రైనేజీ లాంటి సామూహిక సమస్యలు,ఇలాంటి అనేక సమస్యలు సాధనకై పోరాటం నిర్వహిస్తున్నామని అన్నారు. మండల కేంద్రంలో చుట్టు ముట్టు గ్రామాల విద్యార్థిని విద్యార్థులు అనేక మంది వేయ ప్రయాసలకు ఓర్చిచదువుల కోసం దూరా ప్రాంతాలకు ఇబ్బందులు పడుతూవెళ్తున్నారని తక్షణమే మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న పట్టించుకోని ప్రజా ప్రభుత్వమని పోలీస్ స్టేషన్,మండల తాసిల్దార్ మండల ప్రజా పరిషత్ వీటన్నింటికీ ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలను సందర్శించి పేరుకుపోయిన సమస్యలను గుర్తించి ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకోవడం జరిగింది. ఈ మహా ధర్నా ముట్టడి కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు మండల కమిటీ సభ్యులు కొల్లూరి సుధాకర్,ఖాళీయా యాదయ్య, బెల్లంకొండ లక్ష్మి,కొల్లూరి రమేష్,గంజి సంతోష,ఉండాడి బాల నరసమ్మ, కొల్లూరి శ్రీహరి,మలగా సత్తమ్మ,గణేష్,కొల్లూరు నాగరాజు,బైరపాక సర్వేయ్య,నాయక్,శంకర్,బోగారం చంద్రమ్మ,కుర్రకంటి నరసమ్మ,అంగడి రాములు,ఖండాలు కళమ్మ,యమునా అనసూయ,హేమలత,మంగళపల్లి చంద్రకళ,ఆసం చంద్రకళ,సంపూర్ణ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపు




చౌటుప్పల్,ఏప్రిల్ 2 (నిజం చెపుతాం): హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని చౌటుప్పల సిపిఎం మండల మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి 65 పై బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం సిపిఎం,డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం,డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులను మండల వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద,నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను,విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని,400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద ఉన్న కేసులను పసంహరించకోవాలని,కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,సిపిఎం మండల మున్సిపల్ కార్యదర్శిలు గంగాదేవి సైదులుగోశిక కరుణాకర్ నాయకులుబండారి నరసింహ,చీరక సంజీవరెడ్డి,బోయ యాదయ్య,పొట్ట శీను,ఆకుల ధర్మయ్య,కొండే శ్రీశైలం,రత్నం, శ్రీకాంత్,కొంతం శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు అంజిరెడ్డి,భాతరాజు దశరథ, ఆర్టిఏ పాషా,చికూరి ఈదయ్య,ఎండి జానీ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దిగుళ్ల శీను, మండల నాయకులు చింతల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలను ప్రశ్నిస్తే అక్రమ కేసుల....??

## -బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 02(నిజం చెపుతాం)భారతీయ జనతా యువ మోర్చా భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్,కోటి ఆధ్వర్యంలో భువనగిరి లోని స్థానిక వినాయక చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దానం చేయకుండా పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాటలు జరిగాయి,కొద్దిసేపు వెదురుతున్న వాతావరణం ఏర్పడింది, కార్యకర్తలు ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ... హెచ్.సీ.యులో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను అక్రమంగా నిర్బంధించడాన్న, కేసులతో ప్రభుత్వం కట్టడి చేయాలని ఆలోచిస్తుంది. ఈ ఆలోచనని మానుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల పచ్చటి చెట్లను నరక కుండా అది యూనివర్సిటీలోనే భాగంగా ఉండే విధంగా చేయాలని బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో కాంగ్రెస్ నాయకులు రియల్ ఎస్టేట్ ఏజెంట్లుగా మారారు. కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్సీయూ యూనివర్సిటీ భూములను వదిలిపెట్టకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ...ఇందిరమ్మ రాజ్యం అని నిత్యం భజన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇచ్చిన యూనివర్సిటీని ఈరోజు మీరే అమ్ముకోవడం సిగ్గుచేటు వెంటనే మీ ఇందిరా గాంధీ ఆశ సాధనాలు మీకు గుర్తుంటే ఈ యూనివర్సిటీ జాగాలను యూనివర్సిటీకే వదిలేసి మీ ఇంద్రమ్మ ఆశయాలు సాధించడానికి కృషి చేయండి,అని ఆయన కాంగ్రెస్ నాయకులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ,బీజేవైఎం నాయకులు మంగు నరసింహారావు,బట్టు క్రాంతి,బూరుగు మణికంఠ,తీరాల శంకర్, గుర్రం ప్రవీణ్ రెడ్డి,కొల్లి చెలిమ మల్లికార్జున్, రత్నపురం ప్రవీణ్,బోడ సామి,రావుల సంతోష్, కొత్త మహేందర్,నరాల రమేష్,బోనగిరి సిద్ధు, ముత్యాల సాయికిరణ్, బిజెపి నాయకులు చందా మహేందర్ గుప్తా,జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,నీలం రమేష్,లక్ష్మీనారాయణ,కోటేష్,శ్రీశైలం,కృష్ణ చారి, సంతోష్,నాగరాజు, రామకృష్ణ,ఉషాకిరణ్, సురేష్ రెడ్డి,నాగరాజు, కుమార్,నరేష్,కొండల్ సతీష్,శివ,సన్నీ,నవీన్, ప్రేమ్ నర్సింగ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి కార్యక్రమం




చౌటుప్పల్,ఏప్రిల్ 2 (నిజం చెపుతాం): బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలులా అరాచకాల్ని ఎదురించిన అభినవ శివాజి శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ గౌడ యువజన సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్,గౌడ సంఘము అధ్యక్షుడు చింతకింది అంజయ్య గౌడ్,గౌడ సంఘము నాయకులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, మొగుదల రమేష్ గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,బొడిగే బాలకృష్ణ,దిండు భాస్కర్ గౌడ్,సందగళ్ల సతీష్,ఉడుగు రమేష్,తొర్పునురి రవి,చెరుకు లింగస్వామి,ఉష్కాగుల నాగరాజు గౌడ్,శేఖర్,చేవగొని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయంతో తీరిన మంచినీటి కష్టాలు



సంస్థాన్ నారాయణపురం,కంకణాల గూడెం,ఏప్రిల్ 2,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కంకణాల గూడెంలో ప్రస్తుతం ఎండాకాలం వల్ల తీవ్ర మంచినీటి కొరత ఏర్పడింది.ఈ నేపథ్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయంతో మంచినీటి బోరు వేయించారు.నేటితో గ్రామం మంచినీటి సమస్య తీరింది గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ బచ్చనగోని సుభాష్,యూసుఫ్,కంకణాలగూడెం మాజీ సర్పంచ్ కరెంటోతు ప్రజ్ఞా నాయక్,మాజీ సర్పంచ్ శైలజ సత్యనారాయణ,పెంటయ్య,గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.

# నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఆలేరు ఏప్రిల్ 2 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాకలో బస్టాండు వెనుక గల హనుమాన్ నగర్ లో నీళ్లు రాక గత పది రోజులు అవుతున్న పట్టించుకున్న నాధుడు లేక ఇబ్బందులకు గురవుతున్న కాలని వాసులు.ఈ ప్రాంతంలో మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ కూడా లేక...జంగాల ఇండ్లలో ఉండే బోరు ద్వారా మాత్రమే నీళ్లు రావడం జరుగుతుంది.ఈ పది రోజుల నుండి నీళ్లు రాక చాలా ఇబ్బంది పడుతున్న పట్టించుకొని అధికారులు.తక్షణమే ఈ వార్డు ప్రజలకు నీళ్లు అందించాలని సంబంధిత అధికారులను కోరిన ప్రజలు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



రాజపేట,ఏప్రిల్2 (నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌరస్తా వద్ద పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం మరియు అఖిలపక్ష పార్టీల నాయకులు,బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ17 శతాబ్దంలోనే పాపన్న గౌడ్ బహుజనుల కోసం పోరాటం చేశారన్నారు.నాటి పాలకులను ఎదిరించి సామాన్యులకు న్యాయం జరిగేలా పోరాటం చేసి గొప్ప యోధుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్యపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత




చౌటుప్పల్,ఏప్రిల్ 2 (నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కదారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో త్రాగునీరు సమస్య మీద బుధవారం చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. చౌటుప్పల మున్సిపాలిటీ 20 వార్డులలో మంచినీటి సమస్య చాలా విపరీతంగా ఉన్నది.ఈ విషయము మున్సిపల్ కార్యాలయంలో గతంలో విన్నవించడం జరిగినది.అయినా కానీ ఇంతవరకు సమస్యను పరిష్కరించకపోవడంతో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ మరొక్కసారి పెద్ద ఎత్తున అన్ని వార్డులలోని 500 మంది మహిళలతో చౌటుప్పల మున్సిపాలిటీ ఆవరణ లో గల గాంధీ పార్క్ నుండి బస్టాండ్ మీదుగా చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ముట్టడించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం బార్ షాపుల మీద ఉన్న ధ్యాస ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడంలో లేదు. భారతీయ జనతా పార్టీ డిమాండ్ ఏమనగా ఇది ఏప్రిల్ ఆరంభం మాత్రమే ముందు వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీరు సమస్య లేకుండా చేయాలని ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు 20 వార్డులకు సరఫరా చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.కావున సంబంధిత మున్సిపల్ అధికారులు ఈ యొక్క సమస్యను త్వరగా పరిష్కరించి ప్రజలకు మంచినీటిని అందించాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ విన్నవించుకోవడం జరిగింది. త్రాగునీరు సమస్య తీర్చని యెడల భారతీయ జనతా పార్టీ అన్ని వార్డులలోని మహిళలతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే అయినటువంటి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవుల కోసమే త పిస్తున్నారు తప్ప పని చేయడం లేదు అని దుయ్యబట్టారు. నాకు హోంశాఖ పదవి వస్తే తప్ప నేను మునుగోడు ప్రజలను కలుసుకోలేను అన్న ధ్యాసలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారు.ఎందుకంటే ఎలక్షన్ వచ్చినప్పుడు తప్ప ప్రజా సమస్యల మీద రాజగోపాల్ రెడ్డి ఏప్పుడు దృష్టి సారించలేదు. అందువలన పోలీసులు ఉంటే తప్ప నేను మునుగోడు అసెంబ్లీలో తిరగలేను అని, మంత్రి పదవి కోసం పాకులాడుతున్నార ని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, మాట్లాడుతూ మహిళలకు భారతీయ జనతా పార్టీ సముచిత స్థానం కల్పించిందని చౌటుప్పల్ పట్టణంలో ఒక మహిళను బిజెపి పార్టీ అధ్యక్షురాలుని చేసి గౌరవించిందని కొనియాడారు. అందుకే ఈ మహిళలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య మాట్లాడుతూ స్థానిక సమస్యల మీద ధ్యాస పెట్టకుండా ఎమ్మెల్యే తన పదవి వ్యామోహం కోసం పాకులాడుతున్నారు అని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులకు చౌటుప్పల్ ప్రజలకు వాటర్ సమస్య లేకుండా చేయాలి. తప్ప బెల్టు షాపులకు ఇచ్చిన ప్రియార్టి మంచినీటి మీద ఇయ్యాలని స్థానిక ఎమ్మెల్యే కు సూచనలు చేయడం జరిగింది.స్థానిక అధికారులు కల్పించుకొని మంచినీటి సమస్య లేకుండా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి,ఆలే చిరంజీవి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రామనగోని దీపిక,పాలకూర్ల జంగయ్య గౌడ్,శాగ చంద్రశేఖర్ రెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్,కాసుల వెంకటేశం,రాధారపు సత్తయ్య,కడవేరు పాండు,చిలువేరు దుర్గయ్య,కట్ట కృష్ణ,గోషిక పురుషోత్తం,తడక సురేఖ,గోశిక నీరజ, ఉడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప,వనం ధనంజయ,కడారి ఐలయ్య యాదవ్,ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, అమృతం దశరథ, బడుగు కృష్ణ,ఉబ్బ ఆంజనేయులు,బుడ్డ సురేష్,పాలెం అశోక్, కంచర్ల సరిత,వనం జయశ్రీ,గుజ్జుల సునీత, ఎడ్ల నిర్మల,ఊదరి శారద,భత్తిని విజయలక్ష్మి,బొడ్డు రేణుక,దిండు భాస్కర్, పబ్బు వంశీ,ఉష్కాగుల నాగరాజు,ఊదరి రంగయ్య,శ్రీధర్,ఒరగంటి



భాను,వంగాల రామాకాంత్,బూత్ అధ్యక్షులు ఇటుకల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్, చేకూరి సాయి,చెరుకు శివ,గోశిక భావన రుషి, బొడ్డు మల్లేశం,బొల్లమోని శ్రీశైలం,గట్టు మొగలయ్య, కానుగు శేఖర్,కానుగు కొండల్,కడారి ఝాన్సీ, దాసర్ల సత్తమ్మ,ఎర్రగొని ఐలమ్మ,తీగలి నరసమ్మ, ఎర్రగోని పద్మ, వెంకటమ్మ,పెంటమ్మ, కాసోజు సుగుణమ్మ, నవ్య,మాధగోని జయమ్మ,జ్యోతి,సత్తమ్మ కంచర్ల శ్రీలత,అండాలు, సత్య,ప్రసన్న,మహేశ్వరి, ఉమా,అశ్విని స్వాతి,లత,నస్రిన్, యామిని, భాగ్యమ్మ,రమ, దేవి,జ్యోతి,సరిత, రామాంజమ్మ,మమత, సంపూర్ణ,పద్మ,శ్రీలత, శివాని,శిరీష,లక్ష్మి, ఝాన్సీ,సుమతి, విజయలక్ష్మి,రాధా, వెన్నెల,శశి,సుగుణమ్మ, జయ మరియు వివిధ వార్డులలోని మహిళా మణులు సోదరులు, మిత్రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్లకు ధారదత్తం చేసే అనాలోచితమైన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- సిపిఎం డిమాండ్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 02(నిజం చెపుతాం)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్లకు ధారదత్తం చేసే అనాలోచితమైనా నిర్ణయాన్ని వెనుక తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నామని అన్నారు. బుధవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తా,భువనగిరిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని,రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్బంధం, అక్రమ అరెస్టులను ఖండిస్తూ..."రాస్తారోకో" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సీ.యూ లో భూముల వేలాన్ని ఆపాలని,ఓయూలో అప్రజాస్వామిక సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని కోరారు. యూనివర్సిటీ భూములు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. ఆ భూములను కార్పోరేట్ శక్తులకు అప్పగించి యూనివర్సిటీ మూలాలను దెబ్బతీయవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలతో పాటు అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ఏడో గ్యారంటీ అయినా ప్రజాస్వామ్యం కూని అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని పోలీసులను ఉపయోగించి ఎందుకు నిర్బంధిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను,అడవులను బుల్డోజర్లను పంపి చదును చేస్తుంటే అక్కడ ఉన్న పక్షులకు, జంతువులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వెలిబుచ్చారు.పర్యావరణానికి నష్టం కలిగించే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూమి వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని,అక్కడ విధించిన 144 సెక్షన్ ను, విద్యార్థులపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని నర్సింహ, అనురాధ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,గడ్డం వెంకటేష్,సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం,కొండమడుగు నాగమణి,పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్,వల్దాస్ అంజయ్య,మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి,అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్,నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు,సిపిఎం నాయకులు బొడ్డు కిషన్,ఈర్ల రాహుల్,నేహాల్,శానగొండ రాము,బండారు శ్రావణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా వ్యవసాయ కార్మిక సభ్యులు జూకంటి పౌలు

ఆలేరు ఏప్రిల్ 2 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శారాజిపేట్ గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు జూకంటి పౌలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ లేదు నెట్ లేదు,ఇంటర్నెట్ సౌకర్యాలు ఇబ్బంది గురి అవుతున్నారని వెంటనే ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు మరియు మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని చెప్పేన కానీ ఆసుపత్రిలో కంప్యూటర్ ఇంటర్ నెట్ సౌకర్యాలు లేక ఇబ్బందికరంగా ఉంటుందని డాక్టర్ భార్గవి చెప్పడం జరిగిందనీ అన్నారు.అదే విధంగా మేము ఉపాధి హామీ పనులు చేస్తున్న సందర్భంలో కనీసం ఫస్ట్ ఎయిడ్ సెట్ ఇవ్వాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశా వర్కర్ల ద్వారా పంపిణీ చేయాలని కోరడం జరిగింది.డాక్టర్లు సమయ పాలన ఉండాలని అదేవిధంగా బిపి షుగర్ కు సంబంధించిన మందులు టాబ్లెట్లు అందజేయాలని డాక్టర్లు పూర్తి స్థాయిలో సమయం పాటించి ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలల ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 02(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ...శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల భువనగిరి కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి నల్గొండ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు నుండి రీయంబర్స్మెంట్ లేక మరియు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు రాక యాజమాన్యాలు మరియు విద్యార్థులకు ఆర్థికంగా ఎంతో ఇబ్బంది కలుగుతుందని యాజమాన్యాలు అప్పుల ఊబిలో కోరుకుపోయి వడ్డీలు కట్టలేనీ పరిస్థితులలో ఉన్నారని ఇది ఇలాగే కొనసాగితే యాజమాన్యాలు ఎంతో మనోవేదన అనుభవించాల్సి ఉంటుందని కళాశాలలు నడపలేరని,తద్వారా మన రాష్ట్రానికి ఎంతో నాణ్యమైన విద్యని అందించే ప్రైవేటు యాజమాన్యాలు కళాశాలలు నడపలేకపోతే రాష్ట్రనికి నైపుణ్యం గల విద్యార్థులు లేక మొదటి స్థానంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రం చివరి స్థానానికి పోతుందని, మన తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఇప్పుడు నడుపుతున్న ఈ ప్రభుత్వానికి ఎంతో నష్టమని వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేసి విద్యార్థులు మరియు యాజమాన్యాలను ఆదుకోవాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 ఆరు గ్యారంటీలపై దరఖాస్తుల స్వీకరణ

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,అల్లందేవి చెరువు,ఏప్రిల్ 2,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలు నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500/- రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ 4000/- రూపాయలు ఇస్తానని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేసాడని ఆ పథకాలను వెంటనే అమలు చేయాలని మండల వ్యాప్తంగా అల్లందేవిచెర్వు,పుట్టపాక,మర్రిభావితండా,గ్రామాలలో ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉందని మనోహర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,జక్కలి రాజు యాదవ్,భాస్కర నరసింహ గౌడ్,వంగరి రఘు,సంపతి సుధాకర్ రెడ్డి,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్,వంటల గణేష్ యాదవ్,గోధుమగడ్డ జంగారెడ్డి,నెల్లికంటి శ్రీశైలం నెల్లికంటి నర్సింహా,గజం భద్రయ్య,మెగావత్ చందర్,నాయకులు బండమీది కిరణ్,సుర్వి లింగస్వామి గౌడ్,గోధుమగడ్డ వెంకట్ రెడ్డి,ఈదుల కిరణ్,ముక్కర్ల లింగస్వామి,అంతటి శివశంకర్,నర్రి నర్సింహా,కోడూరు బీరప్ప,ఎలిమినేటి రాజేందర్ రెడ్డి,సుర్వి వినయ్ గౌడ్ మెగవత్ సంతోష్,మెగవత్ రాజు,అన్యాలపు లింగస్వామి,ఎలిజాల శీను,గుండె మల్లేష్ యాదవ్,శివమని గౌడ్,బోడ శివ,ఆయా గ్రామాల ప్రజలు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి

**-అధికారం ఉందని కాంగ్రెస్ ప్రజలను మభ్యపెడుతోంది**

**-బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్**



యాదగిరిగుట్ట,ఏప్రిల్ 2(నిజంచెపుతాం) రేషన్ షాపుల ముందు ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను ఏర్పాటు చేయాలని బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ అన్నారు. బుధవారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి పట్టణంలో ని యాదగిరిపల్లి,గాంధీ నగర్ లో రేషన్ షాపులను పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ. పేదలకు ఇస్తున్న సన్న బియ్యం పథకం రేషన్ షాపుల్లో ఎలా ఉన్నాయో పరిశీలించరు.అలాగే ప్రతి రేషన్ షాప్ లో ప్రధానమంత్రి మోడీ గారి చిత్రపటం ఉంచాలని డీలర్లకు తెలిపారు. యాదగిరిగుట్టలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేసిన సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రం వాటా లేదని వ్యాఖ్యానించడం హాస్యస్పదంగా ఉందన్నారు. నరేంద్ర మోడీ గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాల కోసం ఒక్కో కిలోకు రూ.40 లు వెచ్చించి ప్రజలకు అందిస్తుంది ప్రధానమంత్రి అని అన్నారు. సన్న బియ్యం పథకంలో రూ. 10 వేల కోట్లు కేంద్రం ఇస్తుందని, కేవలం రాష్ట్ర ప్రభుత్వం రూ.2 వేల వేల కోట్లు మాత్రమే ఇచ్చి మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని. ఐదు సంవత్సరాల నుండి ఏ రాష్ట్ర ప్రభుత్వాల వాటా లేకుండా పూర్తిగా పేదలకు బియ్యం ఉచితంగా అందిస్తున్నారు అదే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో దొడ్డు బియ్యం కావడంతో చాలామంది వాటిని అమ్ముకుంటున్నారని.అది తెలుసుకొని సన్నబియ్యం పంపిణీ చేయడానికి సిద్ధమైంది అందులోరూ.10 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని ఈ సందర్భంగా వర్షం వ్యక్తం చేశారు. సన్నబియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటా పై లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలింగ్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా నాయకులు అచ్చయ్య, ఆకుల చంద్రమౌళి, మందోజు నరేష్,బోడ బుచ్చిబాబు, అజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ



చౌటుప్పల్,ఏప్రిల్ 2 (నిజం చెపుతాం):మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సన్నబియ్యం పంపిణీ నీ తెల్లరేషన్ కార్డ్ లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్,భూపాల్ రెడ్డి,అంజాద్,గౌస్ ఖాన్,అశోక్,రవి,మహేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య పర్యటిస్తూ ప్రజల సమస్యలే తనకు ప్రాధాన్యమంటున్న నేత- బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం)ప్రతి మనిషి అభివృద్ధే నా లక్ష్యం %-% ప్రజల అభీష్టమే నా మార్గం" అని నమ్మే ప్రజానాయకుడు,బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు,మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమం బాపట్ల పట్టణంలోని 1వ వార్డులో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మురుగు నీటి కాలువలు %డ% డ్రైనేజీ వ్యవస్థ: కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు.డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు.చిరకాలంగా శ్రమిస్తున్న వార్డు రహదారుల సమస్యను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత శాఖను ఆదేశించారు. అభివృద్ధికి వాహకంగా మారే రోడ్లపై పూర్తిస్థాయిలో ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు.గునివిని గోపాల కృష్ణ రెడ్డి పక్షవాతం వచ్చి బాద పడుతన్న భాదితున్ని పరామర్శించి వేగేశన ఫౌండేషన్ ద్వారా రూ. 10,000/- (పదివేల రూపాయలు) ఆర్థిక సాహాయం చేసి వారికి పెన్షన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి గారు,మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి గారు, మార్కెట్ యాడ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి గారు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు గారు,మందపాటి ఆంద్రెయ గారు,సోమాల ప్రసాద్, బీరం మరియమ్మ,చెన్నుపాటి హైమావతి,రమాదేవి,నజ్మ మరియు వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన బీసీ పోరు గర్జనకు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు...

**- బీసీలకు రిజర్వేషన్ల చట్టం 42శాతంకు పెంచి చట్టాన్ని అమలు చేయాలి,ఆ చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలి...?**

**- కచ్చితంగా పార్లమెంట్లో ఆమేదం పొందే వరకు బీసీలకు అండగా మా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది...??**

**- సీఎం రేవంత్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 02(నిజం చెపుతాం)ఢిల్లీలోని జంతర్ మంతర్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజు జరిగిన బీసీ పోరు గర్జనకు దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు ఎంపీలు పాల్గొనగా,మన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు విద్యా,ఉపాధి, రాజకీయ రిజర్వేషన్ల చట్టం 42శాతంకు పెంచి చట్టాన్ని అమలు చేయాలి. ఆ చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించే వరకు పోరాడవలసిందేనని కచ్చితంగా పార్లమెంట్లో ఆమేదం పొందే వరకు బీసీలకు అండగా మా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అలాగే దేశవ్యాప్తంగా కులగాలలో ఓబీసీ రిజర్వేషన్లు కూడా చేపట్టారని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు అశోక చారి, గుండ్లపల్లి సత్యనారాయణ గౌడ్,ఐలయ్య కురుమ,లక్ష్మీ నరసింహ,సర్దార్,బండి గారి వెంకన్న గౌడ్,తల్లి రాంప్రభు తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు. సంతోష్,సతీష్, చంద్రశేఖర్,తదితరు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# నరేంద్ర వర్మ మానవత చిన్నారి పాప దత్తత



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఐదేళ్ల చిన్నారి పట్ల మానవత చాటుకున్నారు ఉదారత తో దత్తత తీసుకొని ఈరోజు నుండి ఆ చిన్నారి మొత్తం బాధ్యతను తీసుకుంటున్నానని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రకటించారు.మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తీసుకున్న ఈ నిర్ణయం పై సర్వత్రా హర్షం వ్యక్తం మయింది. ఆదరించే వారు లేరు.. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లేదు..చిన్నా భిన్నమైన ఆ కుటుంబంలో ఐదేళ్ల చిన్నారి పరిస్థితిని చూసి చలించి పోయారు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ. ఈ పాపను తాను దత్తత తీసుకుంటే ఎలా ఉంటుందనే విషయాన్ని ఆవిష్కృతం చేసి అక్కడికక్కడే తన ఆలోచనను అమలు చేసేశారు. ఈ రోజు నుండి ఈ పాప మొత్తం బాధ్యత తాను తీసుకుంటానని వెల్లడించారు. మానవత్వం పరిమళించి ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయంతో ఆ ప్రాంత ప్రజలు చేతులు జోడించి నరేంద్ర వర్మ ఉదారతపై ప్రశంసల వర్షం కురిపించారు. మన వార్డు.. మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా.. బాపట్ల పట్టణంలోని ఒకటో వార్డు బేతని కాలనీలో పర్యటించిన నరేంద్ర వర్మ ఓ కుటుంబాన్నిపలకరించిన నేపథ్యంలో ఆ చిన్నారి కుటుంబ పరిస్థితి పై స్పందించారు. ఆ చిన్నారికి కొండంత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చాలాసేపు ఆ పాపతో ముచ్చటించారు. ఆ పాపతో మాట్లాడించారు.ఆ పాప కుటుంబ పరిస్థితి విన్న తర్వాత నరేంద్ర వర్మ ఆవేదన చెందారు. ఐదేళ్ల మేఘ శ్రీ తోపాటు మరో ఆరేళ్ల అన్నయ్య నాయనమ్మ సమక్షంలో ఉంటున్నారు. ఈ ఇద్దరు పిల్లల్ని కన్నతల్లి సత్తెనపల్లిలో అమ్మేసింది. విషయం తెలిసిన నాయనమ్మ అక్కడికి వెళ్లి పిల్లల్ని విడిపించుకుంది. ఇది జరిగిన తర్వాత ఆ కన్న తల్లి పిల్లల్ని వదిలించుకొని వెళ్ళిపోయింది. తీవ్రమైన ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితి సతమతమవుతున్న తరుణంలో నరేంద్ర వర్మ తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు ఆ కుటుంబంలో సంతోషం వ్యక్తం అవుతుంది. చిన్నారి మేఘ శ్రీ కి ఇప్పుడు కొండంత అండ లభించింది. జీవితానికి భద్రత లభించింది. కుటుంబానికి భరోసా దక్కింది. ఇవేమీ ఆ చిన్నారికి తెలియదు. ఒక చిన్న హృదయానికి ఒక పెద్ద మనసు ఆదుకుంది. హృదయానికి హత్తుకుంది. ఇప్పుడు ఆ పెద్ద మనసుకు చేతులు జోడించి ప్రజానీకం నమస్కరిస్తోంది. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ దత్తత పుత్రికగా ఆ చిన్నారి ఇప్పుడు అడుగు ముందుకేసింది.

# రాజకీయ నాటకాలను పేర్ని నాని మానుకోవాలి

**- టిడిపి నాయకులు**



మచిలీపట్నం,ఏప్రిల్2,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు మాజీ మంత్రి పేర్ని నాని ఆడుతున్న నాటకాలను ప్రజలు గ మనిస్తున్నారని,చిత్తుగా ఓడినా సిగ్గులేకుండా రాజకీయ నాటకాలతో మభ్యపెడుతున్నాడని టిడిపి నాయకులు విమర్శించారు.పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బందరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ లు మాట్లాడుతూ ఇటీవల పట్టణంలో జరుగుతున్న ఆక్రమణల తొలగింపు విషయంలో మాజీ మంత్రి పేర్ని నాని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.అభివృద్ధి చేద్దామని ఏ పని చేపట్టినా దానిని చెడ కొట్ట దానికే అతని కుటుంబం మొదట బయలు దేరుతుందని మండి పడ్డారు.బందరులో బడ్డీ కొట్ల వ్యవస్థను పెంచి పోషించిన ఘనుడు మాజీ మంత్రి పేర్ని నాని కాదా అని ప్రశ్నించారు.పట్టణంలో అడ్డగోలుగా బడ్డీ కోట్లను ఏర్పాటు చేయించి అక్రమంగా సంపాదించింది వైసిపి నాయకులు కాదా అని నిలదీశారు.బదరును అభివృద్ధి చేద్దామని సంకల్పించినప్పుడల్లా అడ్డుపడుతున్నది ఎవరో ప్రజలకు తెలుసునని ఎద్దేవా చేశారు.అడ్డుకునే రాజకీయానికి పేర్ని నాని మరోపేరు అని ధ్వజమెత్తారు.స్థానిక ఖాలేఖాన్ పేటలోని శివగంగ డ్రెయినేజీ నీ ఆనుకొని ఉన్న ఆక్రమణలను తొలగిస్తుంటే తగుదునమ్మా అంటూ పేర్ని నాని తనయుడు పేర్ని కిట్టు వచ్చి గొడవచేయటం విడ్డూరంగా ఉందని విస్మయం వ్యక్తం చేశారు.ఆక్రమణలను తొలగిస్తుంటే ప్రజలు హర్షిస్తున్నారని,దానిని చూసి పేర్ని కుటుంబం ఓర్వ లేకపోతోందని విమర్శించారు.చిలకలపూడి లోని మూడు గుళ్ళు వెనుక వున్న 17 గృహాలను పేర్ని హయాంలో తొలగించినప్పుడు అప్పుడు పేదలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.ఎక్కడైనా ఆక్రమణలు తొలగించాలని చూస్తారని,కానీ ఇక్కడ ఆక్రమణలకు సహకరించేవారిని చూస్తున్నామని మండి పడ్డారు.ఇప్పటికైనా మాజీ మంత్రి పేర్ని నాని పనికిమాలిన రాజకీయాలను మానుకొని,ఇంకిత జ్ఞానంతో వ్యవహరించి పట్టణా భివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ అనిత ,దిలీప్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ నేషనల్ త్రో బాల్ పోటీలో జడ్పీ.హెచ్.ఎస్ యాజలి విద్యార్థులు ప్రతిభ



బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల నియోజకవర్గం లో విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత యాజల పీడీ ఎం. మెర్సి గారికే దక్కుతుంది. విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని గమనించి వారిని ఆ విధంగా తీర్చిదిద్ది పాండిచ్చేరిలో జరిగిన జూనియర్ నేషనల్ త్రో బాల్ ఛాంపియన్షిప్ కి నలుగురు విద్యార్థులు ఎంపిక కావటం అందులో కే సింధూర, ఏ హాసిని, ఏ రాహులి, సిహెచ్ అక్షయని , జాతీయ పోటీలలో ప్రతిభ చూపటం పట్ల, ఆ విధంగా తీర్చిదిద్దిన పీడీ గారి పట్ల , పాఠశాల హెచ్ఎం కె. శ్రీనివాసరావు, డి సుభాషిని మరియు పలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ అభినందనలు తెలియజేయడం జరిగింది

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నిరుపేద కుటుంబాలకి 50 కేజీలా బియ్యం నిత్యవసర సరుకులు, వృద్ధాశ్రమానికి సాయంత్రం భోజనాలు పంపిణి







అనపర్తి నిజం చెప్తాం న్యూస్ ఏప్రిల్ 2:దుబాయ్ లో %వా+ఖ అటతీఖ% కంపెనీ పార్టనర్స్ తోరటి వి వి సత్యనారాయణ , వెలుగుబంటి గణేష్ కుమార్ సహకారంతో రైజింగ్ హ్యాండ్స ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి పరిసర ప్రాంతాల్లో నివసించే 6 నిరుపేద కుటుంబాలికి 50 కేజీలా బియ్యం, నిత్యవసర సరుకులు, పిల్లలకు పౌష్టికాహారం పంపిణి చేయడం మరియు శ్రీ తెతలి రామి రెడ్డి మంగయమ్మ మహిళా వృద్ధాశ్రమం లో వృద్ధులకు సాయంత్రం భోజనాలు పంపిణి చేయడం జరుగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి, తాడి చంద్రశేఖర్ రెడ్డి, చేవలి శ్రీనివాస్ తదితరులు పాలుగున్నారు.

# మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల అద్దె బకాయిలు చెల్లించాలని కోరిన : మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు

**- అద్దె బకాయి దారులకు ఇప్పటికే చాలా అవకాశాలు ఇవ్వడం జరిగింది..**
**- బకాయిలు వెంటనే చెల్లించనిచో. లీగల్ నోటీసులు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది**









చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్ :02చిలకలూరిపేట :ఆద్దెలు చెల్లించకుండా బకా యిలు పేరుకుపోయిన మున్సిపల్ దుకాణా దారులు రెండు మూడు రోజులోపు పూర్తి అద్దె బకాయిలు చెల్లించనిచో దుకాణాలకు తాళాలు వేయడం జరుగుతుందనిషాపుల వారికి తెలియజేశారు,అధికారులు తెలిపిన సమాచారం మేరకు పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ల అద్దెలకు ఉ ంటున్న కొంతమంది వ్యాపారులు అద్దెలు చెల్లించక పోవటంతో దాదాపు రూ.80 లక్షల రూపాయల వరకు బకాయిలు పేరుకుపోయాయి. దీంతో బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు, రెవిన్యూ ఆఫీసర్ పి సుబ్బారావు, రెవెన్యూ ఇనస్పెక్టర్ అబ్దుల్ ఖాదర్, సిబ్బంది లు, స్థానిక చంద్ర మౌళి కూరగాయల మార్కెట్ ప్రాంతం,గాంధీ పార్కు చుట్టూత ఉన్న దుకా ణాదారులను కలసి అద్దెలు చెల్లించాలని కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో అద్దెకు ఉ ంటున్న అద్దె దారులు దీర్ఘ కాలంగా మున్సిపాలిటీకి అద్దెలు చెల్లించకుండా వ్యాపారులు చేసుకోవడం మంచి పద్ధతి కాదని అన్నారు, దీర్ఘ కాలంగా మొండి బకాయిల ఉన్న అద్దె బకాయి దారులకు సెప్టెంబర్ నేల నుంచే బకాయిలు చెల్లించమని , సచివాలయ రెవిన్యూ సెక్రటరీ లు, రెవిన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది అద్దెలు చెల్లించి పురపాలక అభివృద్ధికి సహకరించమని, ఒక్కొక షాపుకు 20 నుంచి 30 సార్లు తిరిగిన ఆర్థిక సంవత్సరం చివరి తేదీ అంటే మార్చి 31 వ తేదీ నాటికి కూడా అద్దెలు చెల్లించని కారణంగా ,దుకాణదారులను కలసి రెండు మూడు రోజుల్లో అద్దెలు చెల్లించాలని కోరడం జరిగిందని, లేని ఎడల సోమవారం నుండి అద్దె బకాయిలు చెల్లించని వారికి లీగల్ నోటీసులు ఇచ్చి షాపు రూములకు తాళలు వేయడం జరుగుతుందని తెలిపారు, ఇప్పటికే చాలా అవకాశాలు ఇచ్చామని ఇకపైన సమయం ఇచ్చే అవకాశం ఉ ండబోదని సోమవారం నాటికి అద్దె బకాయిలు చెల్లించని వారికి లీగల్ నోటీసులు అందజేస్తామని, కావున అలాగే బకాయిలు ఉన్న దుకాణాల వారు వెంటనే బకాయిలు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేటి యువతకు ఆదర్శం మైలవరపు కృష్ణతేజకృష్ణతేజకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు మండలనేని చరణ్ తేజ



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:02చిలకలూరిపేట:మీరు మీ కోసం జీవిస్తే మీరు మీలోనే నిలచిపోతావు. మీరు జనం కోసం జీవిస్తే మీరు జనంలో నిలచిపోతావు అన్న భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని అనుసరిస్తూ. ప్రజల కోసం పాటు పడుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డీ మైలవరపు కృష్ణతేజ ప్రజల కష్టసుఖాలలో అండగా నిలుస్తూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సంతోషంగా ఉ ండాలని జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ ఆకాంక్షించారు. బుదవారం మైలవరపు కృష్ణతేజ తన జన్మదినాన్ని జరుపుకుంటున్న సందర్బంగా చరణ్‌తేజ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా చరణ్‌తేజ మాట్లాడుతూ మానవత్వమే నా పదం,,,సేవాతత్పరతే నా పథం అంటూ కేరళ రాష్ట్రంలో వేల మంది జీవితాల్లో వెలుగులు నింపిన యువ ఐఏఎస్ అధికారి ప్రస్థానం నేటి యువతకు మార్గదర్శకం కావాలన్నారు. భావితరం భవిష్యత్తు కోసం, వారిలో మార్పు కోసం కృష్ణతేజ అనుక్షణం శ్రమిస్తారని, నేటి యువతకు ఆయన చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు.

# జర్నలిస్టు వెంకటేశ్వరరావు సేవలు ప్రశంసనీయం





**- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు..**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా): సుదీర్ఘ కాలం పాటు కొత్తపేట, రావులపాలెం మండలంలో పలు పత్రికలకు జర్నలిస్టుగా పని చేసి ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన చింతం వెంకటేశ్వరరావు సేవలు ప్రశంసనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం కొత్తపేట మండలం మందపల్లిలో వెంకటేశ్వర స్వగృహం వద్ద జరిగిన సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెంకటేశ్వర సుదీర్ఘకాలం పాటు జర్నలిస్టుగా అందించిన సేవలు మరువలేమన్నారు. అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు ఆయనకు ఎప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఇచ్చేవారన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి వెంకటేశ్వరరావు జర్నలిజాన్ని దగ్గరగా చూశానని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. తాను కాపు రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా ఉద్యమాలు చేపట్టినప్పుడు వెంకటేశ్వరరావు అప్పుడు ఈనాడు విలేఖరిగా ఉండి తమ ఉద్యమానికి సహకారం అందించారని టిటిపి నాయకులు ఆకుల రామకృష్ణ తెలిపారు. కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ మాట్లాడుతూ తాను ఇక్కడ ఎస్సైగా పనిచేసినప్పుడు నుంచి వెంకటేశ్వరరావు ఆయన కుటుంబంతో మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవన్నారు. జర్నలిస్టుగా అతను చేసిన కృషి ప్రసంశనీయమన్నారు. అలాగే రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపియు డబ్ల్యూ జె అధ్యక్షులు స్వాతి ప్రసాద్,ఉపాధ్యక్షులు జగతా రాంబాబు, సీనియర్ జర్నలిస్టు బోగిశెట్టి నాగేశ్వరరావు తదితరులు వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వరరావు భార్య కృష్ణవేణి, కుమార్తెలు సీతామహాలక్ష్మి, విజయలక్ష్మి, సోదరుడు కృష్ణ ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ 20,000 రూపాయలు ఆర్థిక సహాయం



చందుర్తి ఏప్రిల్ 2(నిజం న్యూస్):కిష్టంపేట గ్రామం కి చెందిన ప్లాట్ నర్సయ్య బ్రెయిన్ లో నరాలు చిట్లడం వల్ల వేములవాడ లోని ఆనందరెడ్డి హాస్పిటల్ లో చేరాడు. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టా డుతున్నాడు ఇతనిది నిరుపేద కుటుంబం కావడం తో ఏదైనా సహాయం చెయ్యమని 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు కిష్టంపేట గ్రామం కి చెందిన ఎన్నారై సౌదీ జంగిటి మహేష్ ని, 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను వారి కుటుంబ సభ్యులు సంప్రదించగా ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి తేదీ–2/4/2025 బుధవారం రోజున వేములవాడ లోని ఆనందరెడ్డి హాస్పిటల్ కి వెళ్లి బాధిత కుటుంబం కి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఇట్టి 20,000 రూపాయల్లో98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ తరపున 15,000 రూపాయలు మరియు జంగిటి మహేష్ 3,000 రూపాయలు, కొక్కుల బాలకృష్ణ 1,000 రూపాయలు సల్ల శరత్ 1,000 రూపాయలు ఇచ్చారు. అన్నీ కలిపి 20,000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ లో సభ్యులు గా ఉంటూ నెలకి 300 రూపాయలు ఇస్తూ కూడా మళ్ళీ పర్సనల్ గా సహాయం చేసిన జంగిటి మహేష్, కొక్కుల బాలకృష్ణ, సల్ల శరత్ లకు ధన్యవాదములు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు చింతల సుమన్, తిరుపతి పోస్ట్ మాన్, కొక్కుల బాల కృష్ణ, జంగిటి బాబు ( కిష్టం పేట), కిష్టం పేట మాజీ సర్పంచ్ రమేష్, గంప నరేష్ సాయి, హింగే శివం, బాయి సుమన్ శర్మ పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఎవరికైనా ఏదైనా సహాయం కావాలి అంటే 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లపుడు ముందు ఉ ంటుంది అని తెలిపారు.

# సన్న బియ్యం పంపిణి కార్యక్రమం



చందుర్తి ఏప్రిల్ 2(నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేసి ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. త్వరలోనే ఇచ్చిన ప్రతి హామీని అమ్మలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ఓబీసీ సెల్ చందుర్తి మండలాధ్యక్షులు పోతుగంటి రంజిత్, గ్రామ శాఖ అధ్యక్షులు వుగిలే శ్రీనివాస్, డీలర్ కొమ్ము రమేష్, కాంగ్రెస్ నాయకులు సత్తి రెడ్డి , కోమటి రెడ్డి శ్రీనివాస్, రవి, పుల్లూరి జలంధర్, బాణాల లక్ష్మా రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొనడం జరిగింది .

# గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాట..



చందుర్తి ఏప్రిల్ 2(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో ఈనెల 19 నుండి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె బాట పడుతున్నారని సమ్మె నోటీసు ఎంపీడీవో కు అందించారు. గతంలో గ్రామ పంచాయతీలు సమ్మెబాట పట్టిన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్మికుల వద్ద కు వచ్చి మేము అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగిందని, కానీ ఇప్పటివరకు కార్మికుల సమస్యలను పక్కనపెట్టి ముద్దు నిద్రపోతుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి నాగరాజు అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తీరాలంటే మళ్ళీ సమ్మెబాట పట్టవలసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి నాగరాజు, మల్యాల నరసయ్య, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి నరేష్,మండల శాఖ అధ్యక్షులు సభ్యులు మెడికల్ నరసయ్య,లచ్చయ్య,కన్నం రాజు, తదితరులు పాల్గొన్నారు

# మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు, కరెంట్ ఛార్జిలు తగ్గించాలి

**బి ఇంటింటికి సిపిఎం పోస్టర్ క్యాంపెయిన్..**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 2:"మా ఇంటికి ప్రి పెయిడ్ స్మార్ట్ మీటర్ వద్దు", "కరెంట్ ఛార్జిలు తగ్గించాలి" పోస్టర్స్తో ఇంటింటికి సిపిఎం పార్టీ ప్రచార క్యాంపెయిన్లో భాగంగా పార్టీ రూరల్ కమిటి అధ్వర్యంలో ఇంద్రపాలెం అల్లూరి సీతారామరాజు సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కాకినాడ రూరల్ మండల నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, చిట్టూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 8 సార్లు విద్యుత్ ఛార్జిలను పెంచి ప్రజలపై భారాలు మోపారని గుర్తుచేశారు. అప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బాదుడే బాధుడు అనే కార్యక్రమంతో వ్యతిరేకించారని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలపై సర్దుబాటు ఛార్జిల బారాన్ని బాదుడే బాధుడును కొనసాగిస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ప్రభుత్వం మరలా అదనంగా ఆదానితో చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందంను అమలు చెయ్యడం వల్ల ప్రజలపై మరో పిడుగు వేస్తున్నారన్నారు. ఈ ప్రీ – పెయిడ్ స్మార్ట్ మీటర్ ధర సుమారు 12 వేల రూపాయల బారాన్ని కూడా ప్రజలపై మోపుతున్నారని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్ బిగించడం వల్ల టైం ఆఫ్ డే విధానం అమలు చేసి ప్రజలు ఎక్కువ విద్యుత్ ఉపయోగించే సమయంలో యూనిట్కు అదనంగా ఛార్జిలు వసూల్ చెయ్యనున్నారని తెలిపారు. ఈ విధానం ప్రజలకు మరింత విద్యుత్ భారం కానున్నదని, దీనిని అమలు చెయ్యకూడదని డిమాండ్ చేసారు ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం నాయకుడు లోకేష్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ను ఎవరి ఇంటికైనా బిగిస్తే పగలగొట్టమని పిలుపునిచ్చారని ఇప్పుడు ప్రజలు మీటర్లు పగల గొట్టలా ఉంచాలా అని ప్రశ్నించారు. ఆదానితో జగన్ ప్రభుత్వం చేసుకున్న అవినీతి ఒప్పందాన్ని రద్దు చెయ్యాలని డిమాండ్ చేసారు. అమెరికా అంతర్జాతీయ న్యాయస్థానంలో అవినీతి కేసు నమోదు చేసిన దీనిపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడక పోవడం, ఒప్పందాన్ని కొనసాగించడం దుర్మార్గమన్నారు. సెకితో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి ప్రజలపై విద్యుత్ భారలు ఉపశమహరించాలని కోరారు. ఏప్రిల్ నెల మొత్తం ఇంటింటికి తిరిగి స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, విద్యుత్ ఛార్జిలు తగ్గించాలని స్టిక్కర్ను ఇంటింటికి అతికించి రాష్ట్ర ప్రభుత్వంకు ప్రజలు నిరసన తెలపాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, టి రాజా, మంజన్, కిరణ్, త్రిమూర్తులు, రోహిత్, వినుత్, కిరణ్మయి, సత్యవతి, వాసంశెట్టి చందర్రావు, అంకం సుబ్రహ్మణ్యం, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలను మరిచిపోవద్దు



## - వారి ఆశయాలను కొనసాగించాలి. మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:దేశం కోసం పేద పీడిత వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహనీయుల సేవలను మర్చిపోవద్దని, వారి ఆశయ సాధనను కొనసాగించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమమునకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పేద పీడిత అన్ని వర్గాల పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి సర్దార్ పాపన్న అని కొనియాడారు. మహనీయుల చరిత్రను భావితరాల వారికి అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రాజకీయ, ఉద్యోగలలో రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. మొగులు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిలో సర్దార్ పాపన్న ముందుండి పోరాటం చేశారని, పోరాటాలు చేసిన మహనీయులను నేటి యువతరం మర్చిపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పాపన్న ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, గౌడ సంఘం సభ్యులు రాజేందర్ గౌడ్, ముజ్యల భిక్షపతి, గౌడ కుల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు ఉద్యోగాలు సాధించిన యువకునికి సన్మానం



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో జూనియర్ లెక్చరర్ తో పాటు 4 ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించిన అజారుద్దీన్ కు చిరు సత్కారం. ఇటీవల విడుదలైన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో జె ఎల్ గా ఎంపికైన ఏటూర్ నాగారం చిన్న బోయినపల్లి కి చెందిన అజారుద్దీన్ ను స్థానిక ఆశయం గ్రంథాలయం నిర్వహకులు అయిన లైబ్రరీ మూమెంట్స్ సభ్యులు ధూపాటి సతీష్ , యూనూస్, లయీమ్, చాంద్ పాషా, కవిత, రాజేష్, ఘనంగా సన్మానించారు. దూపాటి సతీష్ మాట్లాడుతూ నా మిత్రుడు అజారుద్దీన్ పోటీ పరీక్షలకు సన్నద్ధమైన క్రమంలో తను ఎదుర్కొన్న సమస్యల గురించి మీతో పంచుకోవాలని అనుకుంటున్నాను.ల్ 2022 వరకు కూడా కనీసం చిన్న గవర్నమెంట్ ఉద్యోగానికి కూడా ఎంపిక కాలేదు తన తోటి మిత్రులు గవర్నమెంట్ ఉద్యోగాలు మరియు ప్రైవేట్ సెక్టార్లలో సెటిల్ అయ్యారు అయినా తను నమ్ముకున్న అక్షరం అనే ఆయుధాన్ని విడవకుండా తను ఎంతో ఇష్టపడే టీచర్ వృత్తి కోసం ఆరాటపడుతూ ప్రైవేటు టీచర్ గా పని చేస్తూ తన ప్రిపరేషన్ కొనసాగించి నేడు అందరిని ఆశ్చర్యపరిచేలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు అందులో రెండు గెజిటెడ్ స్థాయి ఉద్యోగాలు సాధించాడు తనను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది యువతకు మార్గ నిర్దేశకుడుగా నిలవాలని మా కోరిక.

# అడవిలోని చెట్ల ను నరకాకుండా రక్షించాలి

## - మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్02 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బబ్యూరో అడవిలోని చెట్ల ను నరకాకుండా రక్షించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు.బుదవారం తాడ్వాయి మండలంకేంద్రం లోని సమ్మక్క సారక్క కల్యాణ మండపంలో గుత్తి కోయ గిరిజనులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య, వాటర్ సమస్య, రేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు కోరారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్ లతో మీ గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని,అడవులను నరకకుండా కాపాడాలని సూచించారు.అనంతరం మంత్రి సీతక్క గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,ఎఫ్ డి ఓ, డి ఎస్ పి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని 84 గుత్తికొయ గ్రామాల ముఖ్యమైన పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# "అమ్మాయిలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు

## - ఉమెన్ పి ఎస్ ఎస్ ఐ ఆనందం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02,( నిజం న్యూస్)మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, గూడూరు,లోఅవగాహన కార్యక్రమం నందు షీ టీం ఎస్సై సునంద , ఉమెన్ పి ఎస్ ఎస్సై ఆనందం షీ టీం సిబ్బంది పార్వతి,రమేష్ భరోసా సిబ్బంది జోష్న,రేణుక, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ పాల్గొన్నారు.అవగాహన కార్యక్రమంలో నూతన చట్టాల గురించి షీ టీం, భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ క్రైమ్ గురించి వివరిస్తూ

విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని,అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపులనుండివచ్చినటువంటి అన్నోన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలనిదీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100 , షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని,ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడుఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టిబిసేఫ్ ఆప్ ( ట్రావెల్స్ సేఫ్) ను ప్రతి ఒక్కమహిళఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని, అవసరమైన ఆత్మ రక్షణ మెలుకువలు నేర్చుకోవాలి అని,






సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలనితెలియపర్చనైనది.షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది.మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి 140మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని,తమ వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ గూడూరు వైస్ ప్రిన్సిపాల్ : అరుణ్ కుమార్ యాదవ్, సీనియర్ అధ్యాపకులు షేక్. యూసఫ్ పాషా ,ప్రత్యూష, నాగేశ్వరరావు మరియు స్కూల్ అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు

## - మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ఫ్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయలను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు.అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కడుపునిండా తిండి పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం

## - మంత్రి సీతక్క.



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 2 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అన్నమో రామచంద్ర అనే కాలం పోయింది.దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం.పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం.పేదలు సన్న బియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలి.త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం.ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వందే.ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారుపేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వంనికే దక్కుతుందని అన్నారు. బుధవారం మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట , మండలంలలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని, ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి వెళుతున్న సమయంలో దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లోనే వరి పంట పండిందని, ఆ సమయంలో తిండి దొరకక గడక, గంజి తాగి జీవించేవారమని అన్నారు. నెహ్రు, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరిబి హఠావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలను కొనసాగిస్తుందని అన్నారు. గతంలో ఇతర దేశాల నుండి మన దేశానికి బియ్యం దిగుమతి చేసుకునే వారమని, నేడు రికార్డు స్థాయిలో పంట పండడం వలన మనమే ఇతర దేశాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన





హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు. గత పాలకులు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలనునెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మహిళా గ్రూపులకు ఇచ్చిన హామీ మేరకు వడ్డీ రూపాయలను బ్యాంకులలో జమ చేశామని వివరించారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు.దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు.ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు.సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి హెచ్చరించారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు విజయ భాస్కర్, గిరిబాబు, సృజన కుమార్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రికెట్ క్రీడా పోటీలు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వారదులవుతాయని ప్రతి ఒక్కరు గెలుపోవుటములను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం అనకాయపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల తండాకు చెందిన కబడి క్రీడాకారిణి ఇస్లావత్ అనూష ఇటీవల బీహార్ లో జరిగిన జాతీయస్థాయి కబ్బడి క్రీడ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు క్రీడాకారిణి అనుషను శాలువాలతో, పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందించారు. మారుమూల ప్రాంతం పిల్లిగుండ్ల తండకు చెందిన రెడ్యా నాయక్ జ్యోతిల కూతురు అనూష.... క్రీడల పై ఉన్న మక్కువతో కఠోర సాధన చేసి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గ్రామీణ స్థాయి విద్యార్థులకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారిస్తే జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును పొందవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, పెద్దమందడి మాజీ వైస్ ఎంపీపీ భారతి ఆంజనేయులు నాయక్, వెంకటేష్ నాయక్, గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజాన్ని స్థాపించిన తొలి పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్




**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న గౌడ్ అని ఆయన పేర్కొన్నారు. మొఘల్ వైశ్రాయుల నిరంకుశ ఆధిపత్యాన్ని, బ్రాహ్మణవాద భావజాలానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలను కాపాడే బాధ్యతలను పోషించిన వీర యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, యువ నాయకులు సాయిచరణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, వెంకట్రావు, ఆగారం ప్రకాష్, క్యామరాజు, ఎల్లగౌడు, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న రకం బియ్యం ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకమైనది

**- తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి**
**- వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాంరాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకమైనది. ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలు సైతం సన్న రకం బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమతమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఘనపూర్ మండలంలోని 3వ నెంబర్ చౌక ధర దుకాణంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి వనపర్తి జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో తిరిగి మిల్లులకు చేరి రీసైక్లింగ్ కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి అనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వం పై రూ .5481 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం పై రూ.5173 కోట్ల భారం పడుతుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుందనీ తెలియజేశారురాష్ట్రంలో ఆర్థిక స్థితిగతులు అంతగా బాగ లేకపోయినప్పటికీనీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పెద్దమందడి మండలంలోని ఒకటవ నెంబర్ రేషన్ షాపు, వనపర్తి మున్సిపాలిటీలోని 1,9,20వ నెంబర్ జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాల్లో , గోపాల్ పేట, పెబ్బేరు మండలాల్లో సైతం సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహశీల్దార్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు శాసన సభ్యుల వెంట కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సి. సి. ఐ తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ఏర్పాటు

**- మామిడి భీమ్ రెడ్డి సిసిఐ రాష్ట్ర అధ్యక్షులు**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా(సి సి ఐ) తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ని సిసిఐ జాతీయ వ్యవస్థాపకులు మరియు చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ అనంతశర్మ, జాతీయ అధ్యక్షురాలు ప్రీతి పాండ్యా ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సిసిఐ అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్, రెడ్ క్రాస్ భవన్ లో 21 మంది కమిటీ జాబితాను రిటైర్డ్ జడ్జి మరియు సుప్రీంకోర్టు అడ్వకేట్ నేరెళ్ల మాల్యాద్రి, సి. సి. ఐ జాతీయ కార్యదర్శి భూపాలం సతీష్ బాబు చేతుల మీదుగా పత్రికా ముఖంగా విడుదల చేశారు. ఈ జాబితాలోని మొత్తం సభ్యులు 21 మంది పేర్లు వరుసగా ఏవి రావు (వైస్ ప్రెసిడెంట్), మురారి శెట్టి యశ్వంత్ కుమార్ (వైస్ ప్రెసిడెంట్), టి అను దివ్య (వైస్ ప్రెసిడెంట్), మహమ్మద్ అబ్దుల్ మాజీద్ (వైస్ ప్రెసిడెంట్), బి శ్రావణ్ కుమార్ (వైస్ ప్రెసిడెంట్), కె ఎస్ సుప్రభా హత్వార్ (జనరల్ సెక్రెటరీ), సందు ప్రవీణ్ కుమార్ (సెక్రెటరీ), ఆయుభాన్ (సెక్రటరీ), ఎం దుర్గా మాధవి యాదవ్ (సెక్రటరీ), ఎన్ ప్రవీణ (సెక్రటరీ), అందే శ్రీధర్ రెడ్డి (సెక్రటరీ), రావుల రంజిత్ (జాయింట్ సెక్రెటరీ), డా. కొమ్ము వెంకన్న బాబు (జాయింట్ సెక్రెటరీ), రవీంద్రరెడ్డి (జాయింట్ సెక్రెటరీ), సర్వీగారి సువర్ణ రెడ్డి (జాయింట్ సెక్రటరీ), కొమ్ము వెంకటేష్ (జాయింట్ సెక్రెటరీ), ఎస్ నరసింహారెడ్డి (ఎగ్జిక్యూటివ్ మెంబర్), జి యాదమ్మ (ఎగ్జిక్యూటివ్ మెంబర్), చక్రవర్తుల అరుణ (ఎగ్జిక్యూటివ్ మెంబర్), నూర్జహాత్ బేగ్ (ఎగ్జిక్యూటివ్ మెంబర్), భాగ్యలక్ష్మి (ఎగ్జిక్యూటివ్ మెంబర్)ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ రెడ్ క్రాస్ లో రాష్ట్రపతి బంగారు పతక అవార్డు గ్రహీత మరియు 16 గవర్నర్ గోల్డ్ మెడల్స్ సేవా అవార్డు లు, అందుకున్న మామిడి భీమ్ రెడ్డి రెడ్ క్రాస్ లో ఏ విధంగా సేవ చేశారో అదేవిధంగా రాష్ట్రంలో సీసీఐ ని కూడా బలోపేతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో వినియోగదారుల హక్కుల మీద అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చట్టం లో సవరణలు చేసేలా సి సి ఐ కృషి చేయాలని సూచించారు. సతీష్ బాబు మాట్లాడుతూ ఇప్పటివరకు రెడ్ క్రాస్ ద్వారా భీమ్ రెడ్డి, ప్రజలకు సేవ చేశారని నేటి నుండి కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా(సి.సి.ఐ) ద్వారా వినియోగదారులకు న్యాయం చేయవలసిందిగా కోరారు. భీమ్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర మొత్తం విస్తృతంగా పర్యటించి జిల్లా, మండల కమిటీలను ఏర్పాటు చేసి తెలంగాణలో సీసీఐని బలోపేతం చేయడం కోసం అహర్నిశలు పనిచేస్తానని వినియోగదారుల హక్కుల మీద అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి, వినియోగదారులకు ఒక భరోసా కల్పిస్తానని, ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర కమిటీ నూతన జాబితాను విడుదల చేసిన సందర్భంగా సిసిఐ జాతీయ వ్యవస్థాపకులు మరియు చీఫ్ పాటర్న్ అనంతశర్మ జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సెల్వరాజ్ కి ధన్యవాదములు తెలిపారు.

# హెచ్ సి యు విద్యార్థులపై లాటిచార్జీ పట్ల బీఆర్ఎస్వీ క్రొవత్తుల సంఘీభావ ర్యాలీ...




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం) టిఆర్ఎస్వి వనపర్తి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, పట్టణ యువజన అధ్యక్షులు సూర్యవంశం గిరి, మండల అధ్యక్షులు చిట్యాల రాము, తెరాస సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి, జొహెబ్ హుస్సేన్, గాలిగల్ల క్రాంతి, పానుగంటి సురేష్, గొర్ల ప్రేమ్ ఆధ్వర్యంలో...వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు క్రొవత్తుల ర్యాలీ చేయడం జరిగింది. హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రజాపాలన పేరుతో హెచ్ సి యు క్యాంపస్ లోని 400ఎకరాల బయో డైవర్సిటీ స్థలాన్ని బుల్డోజర్లతో మట్టికరిపిస్తున్నారు. అపరాధ పాలన నడుస్తున్నప్పుడు, రౌడీయిజం రాజ్యంగా మారినప్పుడు, ప్రకృతి క్షీణిస్తుంది, మానవత్వం విలపిస్తుంది, మరియు దేశపు ఆత్మ రక్తసిక్తమవుతుంది. రాహుల్ గాంధీ జీ, రోహిత్ వెముల కోసం మీరు రెండు సార్లు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్ సి యు) కు వచ్చారు. హెచ్‌సీయూ బయోడైవర్సిటీ మీ జోక్యాన్ని కోరుతోంది ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతిలో నాశనమవుతోంది. ఈ విధ్వంసాన్ని చూడండి! దర్శనీయ నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీ కలలు కన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతిలో దారుణంగా నాశనం అవుతోంది. ఇంద్రమ్మ ప్రజా పాలన పేరిట 400 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవి భూమిని బుల్డోజర్లు మట్టికరిపిన్నున్నాయి. యూనివర్శిటీ బయోడైవర్సిటీ నాశనమవుతోందివృక్షాలను తవ్వేస్తున్నారు, విభిన్న జాతుల జీవరాశిని నరుకుతున్నారు, అటవీ భూమిని అంతమొందిస్తున్నారు.

# ఎరుకల నాంచారమ్మ జాతర మీటింగ్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)మన తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో వెలిసిన ఏకైక ఆలయం మన ఎరుకలి నాంచారమ్మ జాతరను ప్రతి సంవత్సరం జరుపుకొనుచున్నాము ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తేదీ 10/05/2025.నుండి 12/05/2025 వరకు,జాతరన జరుపుకోవడానికి తేదీలు వచ్చినవి. రాష్ట్రంలో మన ఏకైక గుడి పిలాయిపల్లి లో ఉన్నందున ఈ యొక్క నాంచారమ్మ జాతరను మరియు గుడిని అభివృద్ధి చేసే బాధ్యత మనందరిపై ఉన్నది. అన్ని సంఘాల సభ్యులకు అతీతంగా మరియు ఉద్యోగస్తులకు మరియు అన్ని రాజకీయ పార్టీల కు అతీతంగా జాతరను చేయాలని. నాంచారమ్మ దేవాలయం పిలాయిపల్లి గ్రామంలో జాతర ఏర్పాట్ల గురించి (కార్యాచరణ గురించి) మీటింగు జరిగినది. ఈ సమావేశమునకు రాష్ట్రంలోని అన్ని సంఘాల నాయకులు హాజరైనారు



పిల్లాయిపల్లి మన బంధువులు కూడా ఈ సమావేశమునకు హాజరైనారు ఈ సమావేశంలో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది కన్వీనర్స్ కుతాడి రాములన్న కుతాడి కుమార్. 26 మంది సభ్యులను నియమించడం జరిగినది.

## ఏప్రిల్ ఆరవ తారీఖున పార్టీ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి



**- బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)
ఏప్రిల్ ఆరవ తారీఖున పార్టీ ఆవిర్భవ దినోత్సవం మరియు ఏప్రిల్ 14న భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని మనం పెద్ద ఎత్తున జరుపుకోవాలని ఆదేశాల మేరకు ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి మార్గదర్శకాలు వనపర్తి టౌన్ లోని లక్ష్మీ కృష్ణ గార్డెన్లో మండల అధ్యక్షులు మరియు రాష్ట్ర జిల్లా నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించి జరగబోయే కార్యక్రమాల గురించి మాట్లాడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వెంకట్ రెడ్డి గారు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మున్నూరు రవీందర్, మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, భాష ఓ బి సి మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం గారు జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం



**జ- సన్న బియ్యం పంపిణీ చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 02 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణంలో 1,9,20 వ నెంబర్ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిగారు.సన్న బియ్యం పథకంలో రాష్ట్రంలో నిరుపేదల కడుపు నింపిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు.వనపర్తి పట్టణంలో 1, 9 ,20, నెంబర్ ప్రభుత్వ చౌక దుకాణంలో బుధవారం రోజు ఆహార భద్రత కార్డు కలిగిన కుటుంబాలకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు సన్న బియ్యం పంపిణీ చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణలో అధికారంలోకి వచ్చినాక పేదల బతుకులు మారుతుంటే ప్రతిపక్షాలు చూసి తట్టుకోలేకపోతున్నాయని విమర్శించారు.పేదల అభివృద్ధికి హస్తం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎంఆర్ఓ ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారుబి



## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 2 (నిజం చెపుతాం) అన్నపూర్ణ ఎస్టేట్ కుషాయిగూడ వద్ద గల రేషన్ డీలర్ గంప కృష్ణ రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో సౌదీ కరెన్సీ పేరుతో మోసం...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 2 (నిజం చెపుతాం) డబ్బులు ఇస్తే ఎక్కువ మొత్తంలో సౌదీ కరెన్సీ ఇస్తానని ఆశ చూపి ఒక వ్యక్తి నుండి రెండు లక్షల ఎనబై వేలు తీసుకొని, చేతిలో పేపర్ కట్టలు పెట్టి బురిడీ కొట్టించి హుడాయించిన దుండగులు. ఇండియన్ కరెన్సీ ఇస్తే, ఆరున్నర లక్షల విలువ చేసే సౌదీ కరెన్సీ ఇస్తామంటూ మాయ మాటలతో, మహమ్మద్ హైమద్ అనే వ్యక్తి వద్ద 280000వేల రూపాయలు తీసుకొని మోసానికి పాల్పడినా ఇద్దరు గుర్తు తెలియని దుండగులు. హైదరాబాద్ కార్వాన్ కు చెందిన మహమ్మద్ హైమద్ అనే వ్యక్తికి, కార్వాన్ లో కర్చీఫ్ లు అమ్ముకునే వ్యక్తి మంగళవారం పరిచయం అయ్యాడు తన వద్ద సౌదీకి చెందిన 50 రూపాయల నోట్ల బండల్స్ 14 ఉన్నాయని వాటి విలువ ఇండియన్ కరెన్సీలో దాదాపు 7 లక్షల వరకు ఉంటుందనీ మహమ్మద్ హైమద్ కి మాయ మాటలు చెప్పి, నిజమైన 50 రూపాయల నోటు ఉన్న సౌదీ కరెన్సీని చూయించాడు రెండు లక్షల ఎనబై వేల రూపాయలు ఇస్తే, సౌదీ కరెన్సీ ఇస్తానని, ఆ కరెన్సీని



ఇండియన్ కరెన్సీ కి ట్రాన్స్ఫర్ చేసుకుంటే 650000 వేల రూపాయలు వస్తాయని నమ్మబలికాడు.ఆశ పడిన మహమ్మద్ హైమద్ బుధవారం ఉదయం 8 గంటలకి చేతి రుమాలు అమ్ముకునే వ్యక్తికి ఫోన్ చేశాడు... చేతి రుమాలు అమ్ముకునే వ్యక్తి తన స్నేహితుడు ఉప్పల్ లో ఉంటాడు అక్కడికి వస్తె మీకు సౌదీ కరెన్సీ ఇస్తాను అని మహమ్మద్ హైమద్ కి చెప్పాడు. మహమ్మద్ హైమద్ కూతురు పెళ్లికోసం దాచి పెట్టిన డబ్బులతో బుధవారం ఉదయం ఉప్పల్ లోని పిల్లర్ నెంబర్ 861 ప్రాంతానికి వచ్చి, కర్చీఫ్ అమ్మే వ్యక్తిని, అతని స్నేహితుడ్ని కలిసి, 2,80,000 వేల రూపాయలు ఇచ్చాడు.. న్యూస్ పేపర్ బండిల్ ని కరెన్సీ వలె, రుమాలులో చుట్టి అందులో ఒక బట్టలు ఉతికే సబ్బును ఉంచి మహమ్మద్ హైమద్ కి ఇచ్చి అక్కడి నుంచి జారుకున్న కేటుగాళ్లు, కొద్ది దూరం వచ్చి బండిల్ విప్పి చూడగా అందులో తెల్ల కాగితాలు ఉండడంతో ఆవక్కైన మొహమ్మద్ లబోదిబోమంటూ ఉప్పల్ పోలీసులను ఆశ్రయించాడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఉప్పల్ పోలీసులు

# సన్న బియ్యం పంపిణి పేద ప్రజలకు వరం

**- ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీ దే**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 2 (నిజంచెపుతాం) రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని చిల్కానగర్ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులు డప్పు దత్తసాయి అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.పేదవాని ఇంట్లో సన్న బియ్యం వుండాలి పేదవాడి కడుపు నింపాలి. ప్రతి ఒక్కరూ సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తీనాలనే గొప్ప సంకల్పంతో నరేంద్ర మోడీ ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నారని కేంద్రప్రభుత్వం ఐదు కిలోల సన్న బియ్యం ఇస్తుందిని దానికి కేవలం ఒక కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యం లబ్ధిదారులకు వస్తున్నాయని కానీ మొత్తం తామే ఇస్తున్నట్లు రేవంత్ రెడ్డి సర్కారు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటుని సోమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది అని గోనె శ్రీకాంత్ విమర్శించారు. డప్పు దత్త సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, వీరారెడ్డి, భరత్ రెడ్డి, కొండల్ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కరోనా కష్ట కాలం నుంచి పేద ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్న విషయం తెలిసిందే ఏడాదికి రూ.పదివేల కోట్లు ఖర్చు చేస్తున్న మోదీ సర్కారు మళ్లీ సన్న బియ్యానికి 2800 కోట్లు ఖర్చు చేయనుందిని ఇప్పుడు ఉచితంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని పేద ప్రజల సంక్షేమం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచిస్తుందని వారు అన్నారు. ఈసందర్భంగా నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియచేస్తూ వారి బ్యానర్ ను చిల్కానగర్ డివిజన్ లోని పలు రేషన్ షాపుల్లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్




నాయకులు కావాలి నర్సింహ్మా, పారుపాటి రాంరెడ్డి, తెలంగాణ సంపత్, పోలోజు శ్రీనివాస్ చారి, పెరుమాళ్ శివ కుమార్, కాసుల రామకృష్ణ గౌడ్, సుమన్ నాయక్, నాంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ స్టేడియం ను ముట్టడించిన యూత్ కాంగ్రెస్ నాయకులు, ఆకారపు అరుణ్ పటేల్..

**- ఐపీఎల్ టికెట్లను బ్లాక్లో అమ్ముతున్న ు అక్షర స్కూల్ యాజమాన్యం,**
**- చైర్మన్ జగన్ మోహన్ రావు దిష్టిబొమ్మ దహనం,**
**- యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టు,ఉప్పల్ పోలీస్ స్టేషన్కు తరలింపు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 2 (నిజం చెపుతాం)హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ( హెచ్ సి ఏ )వైఖరిని నిరసిస్తూ ఉప్పల్ క్రికెట్ స్టేడియంను ముట్టడియించిన యూత్ కాంగ్రెస్ నాయకులు, హెచ్ సి ఏ చైర్మన్ జగన్ మోహన్ రావు డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు, అక్షర స్కూల్ యాజమాన్యం టికెట్లను అక్రమంగా అమ్మకాలు చేస్తుందన్నారు, ఐపీఎల్ టికెట్స్ అమ్మకాల్లో భారీ అక్రమాలు జరిగాయని, అవినీతికి పాల్పడిన జగన్ మోహన్ రావు పై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ హరీష్ రావు



బినామీ లా వ్యవహరిస్తూ జగన్ మోహన్ రావు ఐపీల్ టికెట్స్ బ్లాక్ చేస్తున్నాడు.ఇంకా ఇవి సరిపోక మరిన్ని టికెట్స్ కావాలి అని ఎస్ ఆర్ హెచ్ పై ఒత్తిడి చేస్తున్నాడు.ఇలా ఒత్తిడి చేసి ఎస్ ఆర్ హెచ్ ను వేరే రాష్టం కి తరలి పోయేలా చూస్తున్నాడు, ఇది అంత కాంగ్రెస్ ప్రభుత్వం ను బద్నామ్ చేయడానికే జగన్



మోహన్ రావు ప్రయత్నం. అని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ అన్నారు, స్టేడియం ముందు గేటు దగ్గర హెచ్ సి ఏ అధ్యక్షుడు జగన్మోహన్రావు దిష్టిబొమ్మ ను దహనం చేశారు దీంతో యూత్ కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు,

# పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

**- ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం.పర్ణిక రెడ్డి.**
**- సన్న బియ్యం పంపిణీ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే మరియు అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 ( నిజం చెపుతాం)రాష్ట్రంలోని పేద ప్రజల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఏడో వార్డులోని అశోక్ నగర్ లోని చౌక ధర దుకాణం నెం.37లో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఐదు మంది లబ్ధిదారులకు సన్న బియ్యం సంచులను తూకం వేసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నాసిరకమైన దొడ్డు బియ్యం ఇవ్వడంతో పేదలు దొడ్డు బియ్యం తినలేక దళారులకు అమ్ముకున్నారన్నారు. పేదలకు దొడ్డు బియ్యం ఉపయోగపడటం లేదన్న ఉద్దేశంతో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ మంచి ఆలోచనతో పేదలందరికీ ఆకలి తీర్చుతూ నేడు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇదో చారిత్రక పథకమని భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ పథకాన్ని కొనసాగించక తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న వడ్లు పండించే రైతులకు రూ/-500 బోనస్ ఇవ్వడంతో తెలంగాణ రైతులు దేశానికి కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలకు బియ్యం అందించే స్థాయికి ఎదిగారన్నారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణం కు వచ్చిన మహిళలను బియ్యం నాణ్యతను పరిశీలించాలని స్వయంగా ఎమ్మెల్యే మహిళలకు బియ్యాన్ని చూయించారు. ఇవే సన్న బియ్యంతో వండి పెడితే మరోసారి వచ్చి మీ అందరితో కలిసి భోజనం చేస్తానని ఎమ్మెల్యే కోరడంతో కార్యక్రమానికి వచ్చిన మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ తప్పకుండా రావాలన్నారు.అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ గతంలో ఇచ్చే దొడ్డిబియ్యం పక్కదారి పడుతుండడంతో పేదలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో పోషక విలువలు ఉన్న ఈ సన్న బియ్యంను దళారులకు అమ్ముకోకుండా, బియ్యంను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సైదులు, జిల్లా సివిల్ సప్లై అధికారి బాల్ రాజు, తాసిల్దార్ అమరేంద్ర కృష్ణ , మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,మార్కెట్ డైరెక్టర్లు బోయ శరణప్ప, తాహెర్ హుస్సేన్,ఆర్టీవో బోర్డు మెంబర్ పోషల్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోహర్ గౌడ్,సుధాకర్,మాజీ కౌన్సిలర్లుమహేష్, రమేష్, కోట్ల రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 ( నిజం చెపుతాం)జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( ఈనెల 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని ఎస్పీ తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ధర్నాలు సభలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు.



# బోడ్డుప్పల్ ఘట్కేసర్ ప్రజల గొడును వాక్ఫ్ సవరణ సందర్బంగా మాట్లాడాలన్నా ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 2(నిజం చెపుతాం) దేశంలో సామాన్యుల పాలిట బూతంగా మారిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు చర్చ సందర్భంగా మేడ్చల్ అసెంబ్లీ పరిధిలోని బోడుప్పల్, ఘట్కేసర్ ప్రాంతాల ప్రజల గోడును వినిపించాలని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కు విజ్ఞప్తి చేసి తగు ఆదారాలు పత్రాలను అందజేసిన బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి సుదర్శన్ రెడ్డి,ఈ సందర్భంగా రఘునందన్ పేదోడి గొంతుగా తాను గతంలో అసెంబ్లీలో మేడ్చల్ నియోజకవర్గంలోని వక్ఫ్ బోర్డు బాధితుల పక్షాన గొంతుగా నిలిచాను అని,నేడు కూడా తనకి కేటాయించిన సమయంలో తప్పక ఈ వక్ఫ్ బోర్డు బోడుప్పల్ ప్రజలను చేస్తున్న మానసిక హింసపై ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి కామెంట్స్. ఓట్ల రాజకీయం కొరకు దేశంలోని కాంగ్రెస్ కుటుంబాల నేతృత్వంలోని ప్రాంతీయ పార్టీల నేతల కుట్రల వల్ల ఏర్పడిన వక్ఫ్ బోర్డు అడ్డగోలు అధికారాల వల్ల జీవితాలు శాపాలుగా మారిన బాధిత కుటుంబాలకు ఆ అక్రమ వక్ఫ్ బోర్డు సంకెళ్ళ నుండి బయటపడే చారిత్రాత్మక దినంగా నేడు 02.04.2025 తేదీ చరిత్రలో నిలిచిపోనున్నది బుధవారం నాడు లోక్ సభలో బోడుప్పల్ ప్రజల గొంతుకగా బిల్లుపై చర్చలో మాట్లాడేందుకు రఘునందన్ హామీ ఇవ్వడం జరిగింది అని,ఇక ఈ బిల్లు ద్వారా వక్ఫ్ బోర్డు విష కోరలు తుంచి ఆయా ప్రాంతాల పేద ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి పండుగ రాబోతుంది అని,ఇప్పటికైనా దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించాలని,దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపే బీజేపీ పార్టీకి ఈ వక్ఫ్ బోర్డు బాధిత కుటుంబాల అండగా ఉండాలని ఆయన కోరారు.

## హైదరాబాద్ నివాసుల అంతర్మధనం

పురివిప్పిన నెమళ్ళు ఇపుడు
ఉరిపేట్టుకుంటున్నాయ్..!
ఎగిరే పిట్టల గుంపులన్నీ
యదలను బాదుకుంటున్నాయ్..!
కొరకొరమంటున్న కొరకంచులాగుంపు
బాధతో నింగివైపే చూస్తున్నాయ్..!
నీ రెక్కలకంటే బలమైన ఇనుప రెక్కల పక్షిని
మనిషి చేసిండని మన మీదకై వదులుతున్నాడని బాధగా ఉన్నాయి.
లేడి పరుగులకు పోటీగా మరణవార్తలను మోసుకొచ్చిన పావురపు
రెక్కలలో జాలువారుతున్న రక్తపు మరకలను చూస్తుంటే భయంగా ఉంది.
హైదరాబాద్ నడిఒడ్డున ఉన్న మన్యం మనుషుల జీవనదారం.. మన
ఊపిరికి ఆధారం.
ప్రజలు తెలుసుకోవాలి.. ప్రకృతిని కాపాడుకోవాలి.
తప్పు ఎవరు చేసిన తప్పే... కార్పొరేట్ కాసులకు నా హైదరాబాద్ ఊపిరి
కలుషితం కాబోతుంది.
మిగిలి ఉన్న ప్రకృతి అమ్మకానికి సిద్ధంగా ఉంది... డబ్బు కావాలా..
ప్రకృతి కావాలా అంటే.. ప్రస్తుత
తరుణం లో ప్రకృతి ప్రాధాన్యత
చాలా అవసరం..!!
భవిష్యత్తు లో ఢిల్లీ వలె
హైదరాబాద్ కూడా కాలుష్యం
కొరల్లో చిక్కుకోబోతుంది అని
తెలుసుకోవాలి...!
మేలుకో హైదరాబాది... మేలుకో
తెలంగాణ వాది.. మేలుకో ప్రకృతి
వాది...



**సేకరణ: అనుదీప్ ఆనంద**

## ఇద్దరు ఆర్టీసి ఉద్యోగుల కూతుళ్ళు డిప్యూటీ కలెక్టర్లు గా ఎంపిక

**- పేటకు గర్వకారణం.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 ( నిజం చెపుతాం)నారాయణపేట ఆర్టీసి డిపోలో పని చేస్తున్న ఇద్దరు ఆర్టీసీ ఉద్యోగుల కూతుళ్ళు టీ జి పి ఎస్సీ గ్రూప్ 1 లో అసమాన ప్రతిభ కనబరిచి డిప్యూటీ కలెక్టర్లు గా ఎంపికయ్యారు.నారాయణపేట డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్న ఎరుకలి శ్రీనివాస్ కూతురు కుమారి వీణ 484.5 మార్కులతో ప్రతిభ కనబరిచి 118 వ ర్యాంకు సాధించింది.అలాగే డిపోలో ట్రాఫిక్ డిప్యూటీ సూపరింటెండ్ గా పనిచేస్తున్న వాహిద్ కూతురు ఫాహీమినా ఫైజ్ మంచి ప్రతిభ కనబరిచి 126 వ ర్యాంక్ సాధించింది. మంగళవారంవారిని డిపో మేనేజర్ లావణ్య డిపో సిబ్బంది,కార్మికులు అభినందించి వారిద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కండక్టర్ శ్రీనివాస్ కూతురిని స్నేహ మిత్ర మండలి సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 2 (నిజం చెపుతాం)మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది.

సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా వారి కృషిని, పట్టుదలను, వారు పోషించిన చారిత్రక పాత్రను ప్రతిఒక్కరు స్మరించుకోవాల్సిన తరుణమిది. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం. సబ్బండ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడంతోపాటు, స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత, బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాల సాధన కు శక్తి వంచన లేకుండా కృషి చేశాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుబన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మల్లేష్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## చిలకనగర్ లో సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి





మేడ్చెల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ఏప్రిల్ 2 ( నిజం చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గం,చిల్కానగర్ డివిజన్ లో సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహం దగ్గర,సర్దార్ సర్వాయి పాపన్న సేన నేర్ధం భాస్కర్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, బూత్కూరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రంగు బాల లక్ష్మి , బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , ముఖ్య అతిథులుగా విచ్చేసి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపు సదానంద్, చిలకానగర్ బిజెపి మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్, చిలకనగర్ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులు దత్త సాయి, తెలంగాణ సంపత్,మొరిగాడి ఉపేందర్ గౌడ్,ఘనగాని అంజయ్య గౌడ్, పల్సం సోమన్న గౌడ్, బూత్కూరి సాయి గౌడ్, మల్లం నరేష్ గౌడ్, మట్ట రమేష్ గౌడ్, చిత్తలూరి ఉపేందర్ గౌడ్,వంగ రాజు గౌడ్,మల్లికార్జున్ నగర్ అధ్యక్షులు అశోక్ చారి, న్యూ హేమ నగర్ కాలనీ అధ్యక్షులు కటకం రాజేష్, పాశం హేమలత గౌడ్, బూడిద జాంగిర్ గౌడ్, సకినాల ప్రసాద్ నేత, హమీద్, సుధాకర్, కేశవ్, రామకృష్ణ గౌడ్, వెంకటేష్ గౌడ్,అంజి, సునీల్ నాయక్ కొయ్యడ రాజయ్య, నాగు సత్యనారాయణ, బాలు, కట్ట వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం



జనగాం జిల్లా ఏప్రిల్ 2(నిజం చెపుతాం )బహుజన విప్లవ వీరుడు మొగుల్ సామ్రాజ్య పాలకులను తరిమి కొట్టిన యోధుడు బడుగు బలహీన వర్గాల మహారాజ్ సర్ధార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా కె జి స్ జనగామ జిల్లా,లింగాల ఘణపురం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బస్వగాని మహేందర్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు బుషిగంపల సమ్మయ్య,బైరగోని వెంకటయ్య,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, బస్వగని ఉపేందర్, అనిల్,కోతి రాములు,టీ.వీర స్వామి, సొసైటీ ఉపాధ్యక్షులు బెజ్జం ఆంజనేయులు,కల్లు గీత కార్మిక సంఘం యువజన సంఘం అధ్యక్షులు ఎడ్ల యాకుబ్, బెజ్జం అశోక్,ఆకుల నాగరాజు,జుట్టు యాకేష్ , సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంత్ కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ఏప్రిల్ 2 ( నిజం చెపుతాం)గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల భాగంగా పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్స్ సౌకర్యం చేస్తామని మరి దాదాపు రెండు సంవత్సరాలు కావోస్తున్న ఇంతవరకు ఉద్యమకారుల అంశం పై స్పందించకపోవడం, స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధి సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏప్రిల్ 21 న జరగబోయే ప్లీనరీ సమావేశ సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో బుధవారం ఉదయం కలిసి ప్లీనరీ సమావేశానికి ఆహ్వానిస్తూ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం జరపగా ఇందుకు అనుగుణంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేస్తూ ఉద్యమకారుల ప్లీనరీకి హాజరవుతానని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా స్వామి అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్ గంగాపుత్ర, రాష్ట్ర మీడియా ప్రతినిధి దొమ్మాటి కిరణ్ కుమార్ టి యు ఎఫ్ ప్రతినిధి భాస్కర్, ఫోరం సభ్యులు నర్సింహ్మా చారి, వీరాచారి తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా మనిషి మౌనానికి కారణం ఏంటి?

ఏప్రిల్ 2 కోటగిరి, నిజామాబాద్(నిజం చెబుతాం )నేటి సమాజంలోని రాజకీయాలంటే మనందరికీ తెలుసు, ప్రజాక్షేత్రంలో డబ్బున్న వాడిదే విజయమన్న పరిస్థితుల్లో వార్డు మెంబర్ నుండి ఎంపీటీసీ ( %వీూజ% )గా ఎదిగిన ఎల్లప్పుడూ ప్రజల వైపే ఉంటూ ప్రజల కొరకు పోరాడిన గొంతు యొక్క మౌనం వెనుక కారణం ఏమిటి? కేశ వీరేశం ఉమ్మడి కోటగిరి మండలంలో పరిచయం అక్కర్లేని పేరు, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల్లోనే ఉంటూ ఎటువంటి మచ్చలేని నాయకుడిగా పేరుంది, ప్రత్యర్థులైన విమర్శించడానికి ఎటువంటి అవకాశం లేకుండా తనదైన రీతిలో ప్రజాసేవచేసి అన్నా అంటే నేనున్నా అని ధైర్యం చెప్పే వ్యక్తి, నేటితరం రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక శైలిని ఏర్పాటు చేసుకుంటూ నిరంతరం ప్రజల్లోనే ఉండే వ్యక్తి ఇక ఈసారి ప్రజాక్షేత్రంలో ఆయన దారేటు.. ప్రజల కొరకు సర్పంచ్ గా పోటీ చేస్తారా? లేదా ఎంపీటీసీ ( %వీూజ%) గా గెలిచి మండలంలో చక్రం తిప్పుతారా, జనం హృదయాల్లో మంచి పేరున్న మచ్చలేని నాయకుడు ప్రజలు ఈయననే కోరుకుంటున్నారని విశ్వాసనీయమైన సమాచారం, ప్రజాసేవకుడే తమకు నాయకుడు కావాలనే కోరిక నెరవేరనుందా అంటే ఇంకా ఎన్నికల సమయం వరకు వేచి చూడాల్సిందే

## ఫ్లెక్సీలను తొలగించడ- ఖండిస్తున్నాను..నల్ల రాహుల్



జనగాం జిల్లా లింగాల ఘన్పూర్ ఏప్రిల్ 2 (నిజాం చెపుతా%శీ): %నెల్లుట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన రంజాన్ ఉగాది గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి ఫ్లెక్సీలను స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నెల్లుట్ల గ్రామానికి వస్తున్నారని కారణంతో ఫ్లెక్సీలను తొలగించడాన్ని నెల్లుట్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ తీవ్రంగా ఖండించడం జరిగింది ఫ్లెక్సీలో కేవలం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసినవి మాత్రమే అధికార పార్టీకి గాని ఎమ్మెల్యే గాని ఎవరికీ వ్యతిరేకంగా ఏర్పాటు చేసినవి కాదు గతంలో చూసుకుంటే ఏ ఒక్క రోజు కూడా ఏ ఒక్క పార్టీకి అభ్యంతర కరంగా గాని ఇబ్బందికరంగా ఎన్నడు జరగలేదు కానీ ఈరోజు చూసుకుంటే ఒక ఎమ్మెల్యే గ్రామానికి వస్తున్నాడు అంటే వేరే పార్టీ వాళ్ళ ఫ్లెక్సీలను తొలగించాలనడం సిగ్గుచేటు ఫ్లెక్సీలు ఉంటే ఎవరికి ఏమి ఇబ్బంది మరి భారతదేశం ప్రజాస్వామ్య దేశం ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉంటుంది కానీ ఇంత నీచమైన రాజకీయానికి వడి కట్టడం అనేది సిగ్గుచేటు ప్రజా పాలన అని చెప్పుకుంటూ ప్రజలను ఇబ్బంది పెడితే చూస్తూ ఎవరు ఊరుకోరు కావున ప్రజలు ప్రతిది గమనిస్తున్నారు ఇప్పటినుండి అయినా కనీస జ్ఞానంతో ముందుకు పోవాలని పిలుపునివ్వడం జరుగుతుందిఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి నల్ల మైసయ్య వంగ సతీష్ నల్ల స్వామి లింగమూర్తి జగ్గం అశోక్ గారు రామచందర్ ఎదునూరి నరేష్ మైనార్టీ నాయకులు ఆజాం రియాజ్ అక్బర్ ఇమ్రాన్ నల్ల కుమార్ శేఖర్ తుడిగొండ రాజు సిద్దులు గణేష్ లక్ష్మణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళూరు గ్రామంలో సన్న బియ్యం పంపిణీ



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 2కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో మంగుళూరు గ్రామంలో సన్నబియ్యం పంపిణీ పథకంలో జుక్కల్ ఎమ్మెల్యే టోటల్ లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు మరియు ఎమ్మార్వో బిక్షపతి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాకలి సాయిలు అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం చెయ్యని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్నబియ్యం పథకం అమలు చేసిందని చెప్పారు బడుగు బలహీన వర్గాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందని చెప్పారు మరియు ఈ కార్యక్రమంలో మంగళూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సర్పంచ్ దత్తు మాజీ సర్పంచ్ రమేష్ భద్రయ్య మరియు గ్రామ పెద్దలు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ యువకులు పాల్గొన్నారు

## అంబర్పేట పరేడ్ గ్రౌండ్లో కాలం చెల్లిన వస్తువుల బహిరంగ వేలం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 2 (నిజం చెపుతాం)రాచకొండ కమిషనరేట్ కు సంబంధించిన, అంబర్పేటలోని కార్ పరేడ్ గ్రౌండ్, హెడ్ క్వార్టర్స్ నందు సేకరించి న పనికిరాని వస్తువులను బహిరంగ వేలం నిర్వహించాలని రాచకొండ కమిషనరేట్ నిర్ణయించడం జరిగింది.ఫర్నిచర్, టేబుల్స్, కుర్చీలు ఎలక్ట్రానిక్ వస్తువులు యు పి ఎస్ లు బ్యాటరీలు, కంప్యూటర్లు, ల్యాప్టాప్లు, ప్రింటర్లు వాటి సంబంధిత ఉపకరణాలు, ట్రాఫిక్ వస్తువులు కోన్లు, బారికేడ్లు, రిఫ్లెక్టివ్ జాకెట్లు, బొల్లార్డ్లు మొదలైనవి ఐటీ %డ% కమ్యూనికేషన్స్ విహెచ్ఎఫ్ సంబంధిత పరికరాలను 04.04.2025న శుక్రవారం ఉదయం 10.30 గంటలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించాలనిప్రకటించడమైనది.కొనుగోలుదారులు/బిడ్డర్లు కాలం చెల్లిన/పనికిరాని వస్తువులను డీసీపీ, కార్ హెడ్ క్వార్టర్స్ లేదా పరేడ్ గ్రౌండ్, కార్ హెడ్ క్వార్టర్స్, వారి నుండి ముందస్తు అనుమతి తీసుకుని, వ్యక్తిగతంగా పరిశీలన చేసుకునే అవకాశం కూడా కల్పించబడుతోంది. ఆసక్తి కలవారు 04.04.2025న ఉదయం 10.30 గంటలకు అంబర్పేటలోని కార్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగే బహిరంగ వేలంలో పాల్గొనగలరు.

# పోరాటం ద్వారానే సమస్యలకు పరిష్కారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా






ఈ రెండు ఏప్రిల్ 2 (నిజం న్యూస్)ఇల్లందు స్థానిక నెంబర్ టు బస్తి ఆరో వార్డులో నిర్వహించిన శాఖ మహాసభలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా గారు పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా భారత కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రం కోసం ఆనాడు అనంతరం తెలంగాణను భారతదేశంలో విలీనం చేయడం కోసం నేడు నిరంతరం ప్రజా సమస్యల పోరాటం నిర్వహిస్తూ పేద ప్రజల పక్షాన డీజిల్ ధరలు పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిన రైతుబంధు రాకున్నా ఎవరికి ఇక్కడ అన్యాయం జరిగిన వారి పక్షాన నిలబడి పోరాటం చేసేది భారత కమ్యూనిస్టు పార్టీని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఓట్ల ఓట్ల దగ్గరకు వచ్చే సరికి చాలామంది కమ్యూనిస్టు పార్టీకి ఓట్లేయరు ఎందుకంటే మేము డబ్బులు పంచాం కాబట్టి అయినా ఓట్ల కోసం నోట్లు పంచి ఉచిత పథకాలు అంటూ రజకులు ప్రజలకు లేనిపోని కల్లబొల్లి మాటలు చెప్పి అప్పులు చేసుకుంటూ పోతే ఆర్థిక సంక్షోభంకు లోనై ఒక ఆఫ్ఘనిస్తాన్ శ్రీలంక దేశాలు ఎదుర్కొన్న సంక్షోభాన్ని రేపు మాకు భారతదేశం కూడా ఎదుర్కోబోతుందని ప్రశ్నించే వాళ్ళు అంటే కమ్యూనిస్టులే లేకపోతే ఈ దేశాన్ని రక్షించడం ఎవరితరం కాదని అందుకోసం నేడు భారత కమ్యూనిస్టు పార్టీని ఆదరించి ప్రజలంతా ఓట్ల అప్పుడు కూడా కమ్యూనిస్టు పార్టీ వైపు మొగ్గు చూపాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమిసభ్యులు సారయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య ఫిట్ సెక్రటరీ రాజారామ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బస శ్రీనివాసరావు మండల సహాయ కార్యదర్శి వడ్ల శ్రీను ఆరవ వార్డు శాఖ కార్యదర్శి వల్లాల రాజమౌళి ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులకు గికూరు వెంకన్న వలి కొమరయ్య అంజయ్య దొంతర బోయిన రాము కాశ బోయిన నగేష్ ఈర్ల శివుడు ధర్మేందర్ మోహన్ సాయి శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎం నిర్వహించిన ధర్నా, ర్యాలీ, నిరసన కార్యక్రమాలు విజయవంత

బోనకల్, ఏప్రిల్ 2. నిజం చెపుతాం సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయుటకు బుధవారం సిపిఎం బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, ర్యాలీ, తహసిల్దార్ ఆఫీస్ ముందు నిర్వహించిన నిరసన జయప్రదం చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం మధుర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గారెంటీలను వెంటనే నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి అమలు చేయాలని అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని పరిశ్రమల స్థాపన పేరుతో కార్పొరేట్లకు దార దత్తం చేయడాన్ని వెంటనే ఉపసహరించుకోవాలని లేనిచో మండల స్థాయిలో చేసిన ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి వరకు వ్యాపింప చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బోనకల్ తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు సమస్యలతో కూడిన వినపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శి, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు, శాఖ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# యువత సన్మార్గంలో ప్రయాణించాలి

**-ఎస్ఐ రాజ్ కుమార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ: ఏప్రిల్ 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఆదివాసి యువత సన్మార్గంలో ప్రయాణించి , వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ సూచించారు. గురువారం పినపాక మండలం ఎర్రగుంట ఆదివాసి గ్రామంలో ఆయన మాట్లాడారు. యువత సన్మార్గంలో ప్రయాణించి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. అసాంఘిక శక్తులకు సహకరించవద్దని తెలిపారు. గ్రామాలకు కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు ఏప్రిల్ 2 (నిజం న్యూస్)ఇల్లందుపట్టణంలోని స్థానిక జగదంబ సెంటర్ లో గల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు షాపు వద్ద సోమవారం ఆర్యవైశ్య మహాసభ వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని ఇల్లందు నియోజవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు నరేంద్రుల అను మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్



కండె రమేష్ చందా భద్రం సుబ్బారావు దివ్వేల నాగేశ్వరరావు వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్ సత్యంధర్ నాగరాజు ఉపేందర్ నాథ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం

ఇల్లందు ఏప్రిల్ 2 (నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ షాప్ నెంబర్ 45 నందు శాసనసభ్యులు గౌరవ శ్రీ, కోరం కనకయ్య ప్రారంభించి సన్న బియ్యం పంపిణీ చేశారు సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల రాము మడుగు సాంబమూర్తి బోలా



సూర్యం చిల్లా శ్రీనివాస్ కాకాటి భార్గవ్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఉల్లింగ సతీష్ జాఫర్ ఎర్రసంగి వెంకన్న మాజీ కౌన్సిలర్ మొగిలి లక్ష్మి సైదా మియా వెంకన్న లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు

# చదువువే.. అన్నిటికీ మూలం..

**- ప్రభుత్వ ఉపాధ్యాయులు పాపారావు..**

చర్ల, ఏప్రెల్ 2 ( చర్ల నిజం న్యూస్ ) చదివే అన్నిటికీ మూలమని విద్యార్థులు విద్యపై దృష్టిసారించి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని ఉన్నత చదువులు చదివి భవిష్యత్ కు పునాదులు వేసుకోవాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు తాటి పాపారావు, బేబి రాణి దంపతులు అన్నారు. తమ ప్రదమ కుమార్తె నీహాన్షిక నాలుగవ జన్మదినం సందర్భంగా పాపారావు – బేబిరాణి దంపతులు చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు మిఠాయిలు, పండ్లను అందచేసారు. ఈ సందర్భంగా పాపారావు, బేబి రాణి లు విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో విద్యనభ్యసించి తల్లిదండ్రులు కన్నకలలను సార్ధకం చేయాలన్నారు. మారుమూల గిరిజన గ్రామాల నుండి వచ్చి వనవాసీలో విద్య నేర్చుకోవడమే కాకుండా ఇతరులకు క్రమ శిక్షణతో ఎలా ఉండాలో నేర్పడం అబినందనీయమన్నారు. చదువుతోనే భవిష్యత్ ఉంటుందని, మన కళ్ల ముందే ఎంతో మంది పేద వర్గాలు ఉన్నత చదువులు చదివి ఆర్థికంగా స్థితిమంతులైన విషయం గమనించాలని కోరారు. వేసవి సెలవులను వృదా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయం వృదా చేయకుండా చదువుపై దృష్టిసారించడం ద్వారా ఉన్నత




చదువులు చదివి జీవితంలో రాణించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, చర్ల నిలయ కమిటి కార్యదర్శి మల్లాది సుబ్రహ్మణ్యం, ఉపాద్యాయులు జవ్వాది మురలీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, మహిళా ప్రముఖ్ బందా స్వరూప, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న, కమిటి సభ్యులు పోలిన రమాదేవి, పాశికంటి శ్రీదేవి పాల్గొన్నారు.

# గుమ్మడి నరసయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గారితో ఆటో డ్రైవర్ల టిఫిన్

ఇల్లందు ఏప్రిల్ 2 (నిజం న్యూస్ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్ లో5 సార్లు ఎమ్మెల్యే అయినా ఎంత సాదాసీదానో ఇల్లందు గుమ్మడి నరసయ్య మాజీ ఎమ్మెల్యే గారితో ఈరోజు కొత్త బస్టాండ్ ఆటో యూనియన్ నాయకులు యాదృచ్ఛికంగా అనుకోకుండా ఈరోజు బస్టాండ్ ముందు ఉన్న హోటల్ ల్లో ఐదు సార్లు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన గుమ్మడి నరసయ్య గారు ఎంత సాదాసీదానో ఒక్కసారి వార్డు మెంబర్ అయితేనే మెడల మీదికెల్లి చూసే ఈరోజులలో ప్రజా ప్రతినిధులను చూస్తున్నాం కానీ గుమ్మడి నరసయ్య లాంటి ప్రజా ప్రతినిధులను చూసి అబ్బురపడాల్సిందే ఇంతటి నిజాయితీపరుడు మచ్చలేని నాయకుడు నక్సలైట్ పార్టీలో క్రమశిక్షణను అలవర్చుకొని దేశంలోనే రోల్ మోడల్ గా అత్యంత నీతిపరుడుగా ఎక్కడికెల్లినా ఫోటోలు ఎగబడి తీసుకుంటా ఉన్నటువంటి క్రేజ్ మామూలుది కాదు అంతటి నాయకునితో కలసి ఈరోజు టిఫిన్ చేయడం మా అదృష్టంగా



భావిస్తున్నామని ఆటో అడ్డలో డ్రైవర్లు విస్తృతంగా చర్చించుకుంటా ఉన్నా పరిస్థితి ఉన్నదని ఆటో యూనియన్ నాయకులు మద్ది మల్లేష్ ఈ చిన్న రైటర్ అప్ ని పెట్టడం జరుగుతుందని తెలియజేశారు

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం





**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అంబేద్కర్ సెంటర్ నందు రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదం ప్రతి ఇంటికి చేరే విధంగా రూపొందించిన కార్యక్రమాన్నిఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీతో బయలుదేరి మండల ప్రధాన కూడలిలో లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కోఆర్డినేటర్ ఏలూరు కోటేశ్వరరావు,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పిరీనాకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య కూచిపూడి బాబు సామ శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, అబ్దులా,కుర్రం రవి ,గాండ్ల సురేష్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మునికోటి మహేష్ పుట్టినరోజు వేడుక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఏప్రిల్ 02: (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ లో బుధవారం మణుగూరు యువజన నాయకులు మునికోటి మహేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు మహేష్ కు కేక్ తినిపించు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



మణుగూరు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, ఆవుల నరసింహారావు, కంభంపాటి శ్రీను, పార్టీ యువజన నాయకులు గుర్రం సృజన్, బానోత్ రమేష్, గుంటక ఏశావు, జక్కం రంజిత్, మణికుమార్, చెలికాని రామకృష్ణ, రేగా మీడియా దేగల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు సర్వాయి పాపన్న -ఢిల్లీలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ (నిజం చెపుతాం )ఏప్రిల్ 2 గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురష్కరించుకొని ఈ రోజు ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...17వ శతాబ్దాంలో జన్మించిన సర్వాయి పాపన్నగౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడని చెప్పారు. తురుష్క, మొగలుల పాలనలో సైనికుల ఆగడాలను ఎదిరించి గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, సహచర ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,శ్రీహరి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసురెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల ఏప్రిల్ 02( నిజం చెపుతాం):మాడ్గుల మండలం నాగిళ్ళ గ్రామానికి చెందిన పల్లేటి భాగ్యమ్మ అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందినాది.ఈ విషయం పులి కంటి మహేష్, పల్లేటి చంద్రయ్య ద్వారా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలుసుకొని బాధిత కుటుంబానికి ఆ గ్రామ బిఆర్ఎస్ నాయకులతో ఆయన సమకూర్చిన 10వేల రూపాయలను మృతురాలి కుమారుడు పల్లేటి కుమార్ కు అందజేసినట్టు స్థానిక బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బరిగేల శివ,పల్లేటి జంగయ్య, సాయికృష్ణ,శ్రీశైలం,పల్లెటి లింగం,పల్లేటి పెద్దయ్య,పోలే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కొండ రెడ్డి పల్లి లో కిరాణా షాప్ లో అగ్ని ప్రమాదం..

**- బాధితునికి అండగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు..**



కేశంపేట ఏప్రిల్ 02(నిజం చెపుతాం)కేశంపేట మండల కొండారెడ్డి పల్లి గ్రామంలో కోక్కల చంద్రశేఖర్ కు చెందిన కిరాణా షాప్ నందు అగ్రి ప్రమాదంతో కిరాణా షాప్ లో మంటలు చెలరేగాయి దాదాపు ఒక లక్ష రూపాయల పైగా ఆస్తి నష్టం జరిగినట్టు బాధితులు తెలియజేశారు.కావున ఈరోజు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ కేశంపేట్ మండలాధ్యక్షులు గంప శ్రీనివాస్ కొత్తూరు మండలాధ్యక్షులు ఉప్పల దయానంద్ మరియు మలిపెద్ది శ్రీనివాస్ గంప లక్ష్మయ్య జగన్ కేశంపేట మండల మాజీ అధ్యక్షులు రాములు తదితరులు బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# పిఎసిఎస్ మాజీ చైర్మన్ వర్ధంతిలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల ఉపాధ్యక్షుడు



మాడ్గుల ఏప్రిల్ 2 (నిజం చెపుతాం):మాడ్గుల పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొజ్జ మోహన్ రెడ్డి ప్రథమ వర్ధంతి గురువారం హైదరాబాదులోని ఈదుల గంటి రాంరెడ్డి గార్డెన్ లో బుధవారం జరగగా రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, మాడ్గుల మండలంలోని సుద్ద పల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ,రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ పాల్గొని ఆయన చిత్రపటంపై పుష్పగుచ్చాలంచి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం జగన్ వర్కాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



మండల విద్యాధికారి సర్దార్ నాయక్..

మాడ్గుల ఏప్రిల్ 02 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో పదవ తరగతి రెండు పరీక్ష కేంద్రాలలో 342 మందికి గాను 342 మంది ఇర్విన్ లో 111 గాను 111 మంది విద్యార్థులు హాజరైనట్టు మండల విద్యాధికారి సర్దార్ నాయక్ తెలిపారు. గత ఏడు రోజుల నుండి నిర్వహిస్తున్న పరీక్షలు ఎలాంటి అవకతవకలకు విద్యార్థులు పాలు పడకుండా నిర్వహించినట్టు ఆయన చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించి సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఫలితాలు వచ్చేవరకు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఫలితాలలో తప్పిన విద్యార్థులు నిర్భయంగా సప్లమెంటరీలో పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.మాడ్గుల మండలంలోని ఆయా పాఠశాలలో చదివిన విద్యార్థులు నూరు శాతం అర్హుత సాధిస్తారని ఆయన అన్నారు.

# సంఘం రామాలయంలో ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

గండిపేట్, ఏప్రిల్ 2 (నిజం చెపుతాం): శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం సంగం రామాలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. లంగర్ హౌస్ సంఘం రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం మఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 శ్రీ రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో ఉదయము నుండి సాయంత్రం వరకు రాజా నర్సింహ చారి, కార్తీక్ చారి లు ప్రత్యేక పూజలు తోపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని లంగర్ హౌస్ పురవీధుల గుండా భారీ ఊరేగింపు కూడా కొనసాగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో తోపాటు ఊరేగింపులో లింగారెడ్డి, అభిరామ్ తివారి తోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ నిరుపేద కుటుంబాలకు వరం



హుజూర్ నగర్ ఏప్రిల్ 2 నిజం చెపుతాం న్యూస్మాజీ కౌన్సిలర్ గుండా ఫణికుమారి రామిరెడ్డి హుజూర్ నగర్రేషన్ దుకాణాల ద్వారా నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ పథకం వరం లాంటిదని పదవ వార్డు మాజీ కౌన్సిలర్ గుండా ఫణి కుమారి రాంరెడ్డి చిట్యాల అమర్నాథ్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని పదో వార్డులో సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడుతూ.... రాష్ట్ర పౌరసరపాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేదలకు సన్న బియ్యం అందించాలని సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు అందించడం శుభ పరిణామం అన్నారు. రేషన్ కార్డు వినియోగదారులందరూ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో... వార్డ్ మాజీ కౌన్సిలర్ గుండా ఫణి కుమారి రామ్ రెడ్డి ముఖ్య నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి దేవరం పురుషోత్తం రెడ్డి దుగ్గి బ్రహ్మం రేపాకుల కోటయ్య దుగ్గి గురువర్మ రాళ్లబండి వెంకటరాజు రేపాకుల మురళి బొబ్బిలి అనంతరెడ్డి నాతాల వెంకటరెడ్డి దేవవరం రామ్ రెడ్డి సంజీవరెడ్డి పుల్లారెడ్డి కారింగుల మంగమ్మ డీలర్ మైబెల్లి వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నిర్మించాలి...

**- పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన గౌడ సంఘం నాయకులు**

తుంగతుర్తి ఏప్రిల్ 2 నిజం చెపుతాంసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మించిన జిల్లా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని 365 జాతీయ దారి పక్కన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ట్యాంక్ బండి పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పులుసు వెంకటనారాయణ గౌడ్, గుండగాని అంజయ్య గౌడ్, గడ్డం ఉప్పలయ్య గౌడ్, పులిపంపుల సైదులు గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, కొల్లు చిన్ని గౌడ్, పొదిల శ్రీరాములు గౌడ్, కునియాత్ నవీన్ కుమార్, గుండ్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర నరేష్ గౌడ్, తునికి శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి వీరయ్య గౌడ్, తాడూరి సైదులు గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, పొడేటి రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-4 నుంచి గ్రూప్-1 అధికారిగా యరగాని నవీన్



- హుజూర్ నగర్ ఏప్రిల్ 2 నిజం చెపుతాం న్యూస్ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో హుజూర్ నగర్ కు చెందిన యరగాని నవీన్ గౌడ్ 472 మార్కుల తో రాష్ట్రస్థాయిలో 210వ ర్యాంక్ సాధించారు. ప్రస్తుతం గ్రూప్-4 ఉద్యోగం చేస్తూనే ఆయన గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికయ్యారు. నవీన్ గౌడ్ 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు హుజూర్ న గర్ లో, నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలో 8, 9, 10 వరకు విద్యనభ్యసించారు.. ఇంటర్ విజయవాడలో, ఐఐటీ బాంబేలో ఇంజనీరింగ్ చదివారు. నవీన్ గౌడ్ గ్రూప్-1 ఉద్యోగం సాధించడంతో అతడి తల్లిదం డ్రులు యరగాని జయలక్ష్మి, గురవయ్య హర్షం వ్యక్తం చేశారు. అభినందనలు తెలిపిన వారిలో వట్టికూటి మధుసమత యరగాని ప్రశాంత్, స్పందన, వట్టికూటి గురవయ్య ,నరసమ్మ ప్రసాద్ సుజాతపరాషర్ స్వాతి, కాసాని రాంబాబుశ్రీను సత్యం శ్రీపతి సాయి తదితరులు అభినందనలు తెలియజేశారు

# రేషన్ షాపును సందర్శించిన బిజెపి నాయకులు



హుజూర్ నగర్ ఏప్రిల్ 2 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ పట్టణంలోని 15వ వార్డులో ఉన్నటువంటి రేషన్ షాపును సందర్శించినటువంటి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కొండ హరీష్ గౌడ్ మరియు జిల్లా నాయకులు గుండా గోపి మేళ్లచెరువు లక్ష్మణ్ ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు పేదలకు అందిస్తున్నటువంటి సన్నబియ్యం మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గరీబ్ అన్న కళ్యాణ్ యోజనలో భాగంగా ప్రతి పేదవాడు కూడా కడుపునిండా తినాలి ఆకలితో ఎవరు కూడా ఉండకూడదు అని సంకల్పించి ఈ యొక్క పథకాన్ని అమలు చేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతి కేజీకి కూడా సుమారుగా 40 రూపాయలు కేటాయించడం జరుగుతుంది. కావున ఈ యొక్క పథకాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. అదేవిధంగా స్థానిక ప్రజలు ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ విజయ కుమారి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ మత రాజకీయాలు చేస్తూ పైశాచికం పొందుతున్నారు

**- కాంగ్రెస్ పార్టీ పై విమర్శ చేస్తే బిజెపి పార్టీకి పుట్టగతులు ఉండవు.**

**- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి**

నేరేడుచర్ల ఏప్రిల్, 2/నిజం చెపుతాం న్యూస్ : బిజెపిపార్టీ మత రాజకీయాలు చేస్తూ, కుల, మతాల మధ్యన చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకొనే బిజేపీ పార్టీ రాష్ట్రంలో ప్రజాపాలన చేపడుతున్న కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదని, వారికి తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల కడుపు నింపడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు సంక్షేమ పథకాలు అందిస్తుంటే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆసరా పింఛన్లు, గ్యాస్ సబ్సిడీ పథకం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, పేదలకు సన్న రేషన్ బియ్యం,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రభుత్వ పథకాలు అమలు చేస్తు ఉగాది పండగ రోజునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ కార్డు లబ్ధిదారుల మధ్య హుజుర్నగర్ నియోజకవర్గం లో భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం రేషన్ పథకం ప్రారంభించారు దేశంలోనే ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభించారు. పేద ప్రజలకు రేషన్ సన్నబియ్యం అందిస్తుంటే వాటిలో కూడా బిజేపీ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. 5 కేజీల సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని గొప్పలు చెప్పుకునే బిజేపీ నాయకులు వారి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో -ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి బిజెపి పార్టీకి లేదని గత శాసన సభ ఎన్నికల్లో బిజేపీ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గం నుంచి కనీసం మూడు వేల ఓట్లు కూడారాలేదని ఆ నాయకురాలికి హెద్దేవచేశారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు ఏనాడు కూడా రేషన్ డీలర్ షాపులకు వెళ్లి కేంద్ర ప్రభుత్వమే బియ్యం ఇస్తుందని ఎందుకు చెప్పలేకపోయారు బిజెపి పార్టీని కడిగేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి

రాష్ట్రంలో పేద ప్రజలకు న్యాయం చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రతి పేద రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. బిజెపి పార్టీ ఓర్వలేక, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు సన్న రేషన్ బియ్యం ఇస్తుంటే తట్టుకోలేక మతాల కులాల మధ్య అవాకులు చివాకులు చేస్తూ రాజకీయం చేస్తే రానున్న ఎన్నికల్లో బిజేపీ పార్టీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ మార్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం పథకాలు అందించే విధంగా చూస్తున్నామని అన్నారు. కొంత మంది ఆదారాలు లేకుండా సోషల్ మీడియాల్లో పోస్టులు పెడుతున్నారని, వాటిని చూసి మా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఊరుకోరని అన్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే పోస్టులు పెడితేవారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీస్లకు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజు యువ వికాస్ పథకం ఏప్రిల్ 15 వరకు గడువు పెంచారు యువ వికాస్ పథకానికి అప్లికేషన్ చేసుకునే లబ్ధిదారులకు రేషన్ కార్డుతో గాని ఇన్కమ్ సర్టిఫికెట్ తో కానీ సంబంధం లేదని ప్రభుత్వం చెప్పారు.సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు పాండునాయక్, నాయకులు కుంకు శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్ బాబు, పాల్వాయి కృష్ణమూర్తి, మల్లిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు, జంగిలి వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాస్ రెడ్డి కర్రీ సూరిబాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్, నాయకులు గుంటూరు శ్రీనివాస్ గజ్జలకోటేశ్వరరావు, మారయ్య గౌడ్, గంట సైదులు, ఊట్కూర్ నటరాజ్ డీసీఎం నాగరాజు రూపవత్ మంగ్యా నాయక్, మచ్చ రవి, సైదులు, సతీస్, కర్ణం వినోద్, రవీందర్ కుమార్, శ్రీను, గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, సిద్ధపంగు రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ముగిశాయి.



నేరేడుచర్ల, ఏప్రిల్ 2/ నిజం చెపుతాం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు బధవారంతో ముగిసాయి. నేరేడుచర్ల పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు వ్రాసిన విద్యార్థినీ, విద్యార్థులు ఆనందోత్సవాలతో స్వగృహాలకు తరలివెళ్లారు. గత నెల 21 నుంచి నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ఈనెల 2తో ముగిశాయి. ఇప్పటి వరకు కలిసి చదువుకున్న అనుభవాలను తీపి గుర్తు చేసుకొని హాస్టల్లో ఉన్న విద్యార్థులు తమ సామాగ్రిని తీసుకొని గ్రామాలలోని తమ ఇంటికి వెళ్లారు. వేసవికాలం సెలవుల్లో ఆటపాటలతో స్నేహితులతో బంధువులతో కలిసి ఉండే విధంగా ప్రణాళికలను రూపొందించుకొని పరీక్షా కేంద్రాల నుంచి ఉత్సాహంగా విద్యార్థులు తరలివెళ్లారు.

# చలివేంద్రమును బాటసారులు సద్వినియోగం చేసుకోవాలి

**- మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

తుంగతుర్తి మార్చి 2 నిజం చెపుతాంవేసవి కాలంలో బాటసారులు చలివేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డి, పీసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణ కేంద్రంలో వినాయక హాస్పిటల్ యాజమాన్యం ఎన్.వి రావు సహకారంతో ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రముకు వస్తున్న బాటసారులకు ఈ చలివేంద్రం ఎంతగానో దోదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినవ్, మల్లేష్ సింహ డాక్టర్లు మీనా అజయ్ కుమార్ పరమేష్ మహేష్ రాము సునీత జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# రేషన్ దుకాణాల వద్ద ప్రధాని మోడీ ప్లేక్సీని ఏర్పాటు చేయాలి..

**- బిజెపి పార్టీ డిమాండ్**

నేరేడుచర్ల, ఏప్రిల్ 2(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో రేషన్ షాపులు పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరు కేజీల సన్నబియ్యంలో 5 కేజీలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని వెంటనే రేషన్ దుకాణాల వద్ద ప్రధాని మోడీ ప్లేక్సీని అందరికి కనబడే విధంగా ఏర్పాటు చేయాలని బిజేపీ జిల్లా అధ్యక్షురాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్ల పట్టణంలోని రేషన్ షాపులను బిజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక కేజీకి 40 రూపాయలు చెల్లిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం పది రూపాయలు మాత్రమేచెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ పార్టీ పట్టణ ఆధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, పాలకవీడు మండలాధ్యక్షుడు నర్రి నాయక్, జిల్లా కన్వీనర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి బిజేపీ సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్, అంబటి నాగేశ్వరారవు, కాంపెల్లి నారాయణరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి , నాగిరెడ్డి, అశోక్, సైదులు,తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవే లక్ష్యంగా వాసవి క్లబ్

**- పేద మహిళలకు చీరలు పంపిణీ**
**- గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్**



గరిడేపల్లి ఏప్రిల్ 2 (నిజం చెపుతాం) మండల కేంద్రమైన గరిడేపల్లి లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో కోదాడ వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ 8 బేలేద భరత్ పుట్టినరోజు సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. బుధవారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ సమాజసేవే లక్ష్యంగా వాసవి క్లబ్ పనిచేస్తుందన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయ ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. పేదరిక నిర్మూలనకు వాసవి క్లబ్ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు గెల్లి పుష్పలత, సెక్రటరీ ఇలింద్ర సురేష్, ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ లక్ష్మణ్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరంగం ప్రసాద్, కందిబండ కృష్ణమూర్తి మహిళలు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలోనూతనధ్వజస్తంభానికి, విగ్రహాలకు,అభిషేకం చేస్తున్న భక్తులు...





**- రెండవ రోజు సీతారాచంద్రస్వామి ప్రతిష్ట మహోత్సవాలు.**
**- వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు.**

నేరేడుచర్ల, ఏప్రిల్ 2/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం రెండవ రోజు అంగరంగ వైభవంగా ప్రతిష్టాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆలయ నిర్మాణ కమిటీ పర్యవేక్షణలో వేద పండితులు ఇరువంటి నరేంద్ర శర్మ, రేవూరి శివకుమార్ శర్మ. ఇరువంటి వెంకటరమణ, సత్యనారాయణ శర్మ. జన్నాబట్ల కిషోర్ శరమ్మల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు ఆహ్లాదకరంగా పండగ వాతావరణంలో జరుగుతున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పొనుగోటి భుజంగరావు, కార్యదర్శి అరిబండి శ్రీరామయ్య. కోశాధికారి కట్ట శ్రీనివాసరావు, కట్ట రామారావు, కోశాధికారి కట్ట శ్రీనివాసరావు, అరిబండి చిన్న సీతయ్య, అరిబండి సురేష్, –అరిబండి భూషయ్య, పారేపల్లి సత్యనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# కోదాడలో ఆర్వి ఫెర్టిలిటీ హాస్పిటల్ ప్రారంభం

**- పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి-**
**- సూర్యాపేట జిల్లా వైద్య అధికారి (డిఎంహెచ్వో) కోటాచలం-**



కోదాడ, ఏప్రిల్ 02(నిజం చెపుతాం)పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూర్యాపేట జిల్లా వైద్య అధికారి(డిఎంహెచ్వో) కోటాచలం అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వి ఫెర్టిలిటీ హాస్పిటల్ ను పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావుతో కలిసి ప్రారంభించారు. ఆపద సమయంలో వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వైద్యులను సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యశాల యాజమాన్యం అలుక ప్రేమ్ కుమార్ గౌడ్, బెల్లంకొండ ప్రియాంక గౌడ్, ఆర్థోపెటిక్ బెల్లంకొండ భరత్ గౌడ్, డాక్టర్ కీర్తన గౌడ్ లను ఘనంగా సన్మానించారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, కోదాడ గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మండవ ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ సత్యనారాయణ గౌడ్, సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల కృష్ణ ప్రసాద్,డివిజన్ కార్యదర్శి కొండ శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు ఓరుగంటి కిట్టు, పట్టణ వైద్యులు డాక్టర్ శ్రీపతి ప్రమీల, రాజేష్ రెడ్డి,ప్రసాద్, అభిరామ్ ,వైష్ణవి, పాల్గొన్నారు.

# చలివేంద్రమును బాటసారులు సద్వినియోగం చేసుకోవాలి

**- మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



తుంగతుర్తి మార్చి 2 నిజం చెపుతాంవేసవి కాలంలో బాటసారులు చలివేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డి, పీసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణ కేంద్రంలో వినాయక హాస్పిటల్ యాజమాన్యం ఎన్.వి రావు సహకారంతో ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రముకు వస్తున్న బాటసారులకు ఈ చలివేంద్రం ఎంతగానో దోదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినవ్, మల్లేష్ సింహ డాక్టర్లు మీనా అజయ్ కుమార్ పరమేష్ మహేష్ రాము సునీత జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# చిరుధాన్యాలతో తయారు చేసిన పదార్థాల మార్కెటింగ్ మెలకువలను పాటించాలి



గరిడేపల్లి ఏప్రిల్ 2 (నిజం చెపుతాం) బుధవారం రోజు కృషి విజ్ఞాన కేంద్రం - గడ్డిపల్లిలో షెడ్యూల్డ్ తెగల ఉపప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన 30 మంది మహిళలకు చిరుధాన్యాలతో విలువాదారిత ఉత్పత్తుల పై మూడురోజుల శిక్షణ కార్యక్రమాన్ని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో కె వి కె సీనియర్ సైంటిస్ట్, ఇంచార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. నరేష్ మహిళలను ఉద్దేశించి చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యతను వాటి ఉపయోగాలను తెలియజేస్తూ వాటితో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానం లో చిరుధాన్యాలు అయిన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో చేసుకొదగు బేకరి ఉత్పత్తులు ఐన రాగి లడ్డు, జొన్న బిస్కెట్లు, జొన్న మురుకులు మొదలైనవి తయారుచేసి, వాటిని మార్కెటింగ్ పై దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రూపుగా ఏర్పడి ఈ మిల్లెట్ బేకరి యూనిట్ పెట్టుకోవాలని తెలిపారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్. సుగంధి చిరుధాన్యాలు మన ఆహారంలో ప్రతిరోజూ ఆహారం లో ఉపయోగించటం వల్ల చిరుధాన్యాలలోని పిండి పదార్థాలు, మాంసకృత్తులు వరి, గోధుమ కంటే నెమ్మదిగా జీర్ణం అవుతాయి. కాబట్టి ఈ ఆహార పదార్థాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు, ఊబకాయస్తులకు ప్రధానమైన ఆహారం అని తెలిపారు. వీటి తయారీలో చిరు ధాన్యాల పిండి, బెల్లం, నెయ్యిలను మాత్రమే ఉపయోగిస్తున్నామని, మైదా, పంచదార, డాల్డా లాంటి పదార్థాలు వాడకుండా చేస్తున్నామని తెలియజేసారుచిరుధాన్యాలలో కాల్షియం, ఇనుము, మెగ్నిషియం, భాస్వరం అనే ఖనిజాలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. చిరుధాన్యాలలో కొవ్వులు తక్కువ శాతంలో ఉండటం వలన రక్తంలో కొవ్వు శాతాన్ని తగ్గిస్తుందినీ, రక్తపోటుతో బాధపడేవారికి ఇవి మంచి ఆహారం అని,చిరుధాన్యాల పైపొరల్లో ఉన్న ఫైటో న్యూట్రియంట్స్ ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగపడతాయిని, ఇవి రోగ నిరోధక శక్తి పెరగడానికి దోహదపడతాయినీ, చిరుధాన్యాలలోని పీచు పదార్ధం రక్తంలోని చక్కెర శాతం తొందరగా పెరగనీయక పోవడం వలన షుగర్ పేషంట్ లకు చక్కెర శాతం కంట్రోల్లో ఉండటమే కాక త్వరగా ఆకలి కాకుండా ఉంటుందనీ తెలిపారు. అదే విధంగా ఆసక్తి గా ఉన్న మహిళలకు శిక్షణ, సలహాలు, సూచనలు ఎల్లవేళల అందిస్తామని చెప్పారు . ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్, మిర్యాలగూడకు చెందిన రాణి చిరుధాన్యాల బేకరి యూనిట్ ను పెట్టుకుని తన అనుభవాలను ట్రైనీలతో పంచుకున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులను కంటికిరెప్పలా కాపాడుకుంటాం





**- బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలబడుతుంది**
**- బిఆర్ఎస్ పార్టీ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్.**

రూరల్ న్యూస్ కోదాడ, రామలక్ష్మి పురం. ఏప్రిల్ 02( నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని రామ లక్ష్మీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ పైనుండి కిందపడి కాలుకి దెబ్బతాకడం, మరియు మాజీ మండల కో అప్షన్ సభ్యులు షేక్ ఉద్ధండు వెన్నుముఖ సంబంధిత సమస్యతో భాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బి.ఆర్.స్. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ వారిని స్వయంగా కలిసి పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చి భరోసా కల్పించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తగు సూచనలు చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మరియు అకారణంగా కాలం చేసిన కాకునూరి వెంకట్ రెడ్డి, మేళ్లచెర్వు భద్రమ్మ, పోయిల రమాదేవి ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలియజేసి వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, మండల నాయకులు ముత్తవరపు రమేష్, గంటా శ్రీనివాస్ రావు, దొంగల లక్ష్మి నారాయణ, శెట్టి సురేష్ నాయుడు, పొట్టా కిరణ్, అన్నెం వెంకట్ రెడ్డి, జిల్లా బోసుబాబు, పోశం పూర్ణయ్య, వట్టెం వెంకటేశ్వర్లు, పోశం కొండలు, గడ్డం వేణు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, అన్నెం వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 2 (నిజం చెప్పుతాం) బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆమె యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.త్వరితగతిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సిబ్బందికి శిక్షణను ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడినన్ని తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరిపడినంతమంది హమాలీలు, లారీలను సమకూర్చుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, టెంట్, ధాన్యం మద్దతు ధర తెలిపే బోర్డులు, కంట్రోల్ రూమ్ నెంబర్, కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ఏజెన్సీ ఫోన్ నంబర్ లను ప్రదర్శించాలన్నారు. ధాన్యం తూకం జరిగిన 24 గంటల లోపు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని శుభ్రపరిచి తూకం వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి రోజువారీగా ధాన్యం కొలుగోలుకు సంబంధించిన వివరాల నివేదికలను అందజేయాలన్నారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, ఇన్ చార్జి డీఆర్డిఓ శ్రీనివాస్, ఇన్ చార్జి ఏడి మార్కెటింగ్ గజానంద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీసీఓ కార్యాలయ అధికారి రాజమల్లు, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్ పోర్ట్ ప్రతినిదులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి సి సేవల పై ప్రయాణికుల నుండి సర్వే

కోదాడ, ఏప్రిల్ 02(నిజం చెపుతాం)రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహాలక్ష్మి, లాంటి అనేక సంస్కరణలు చేపట్టింది. తాజాగా సేవలను మరింత మెరుగుపరుచుకునేందుకు ప్రయాణికుల అభిప్రాయాలను సేకరిస్తుంది. ఈ సర్వేను కోదాడ డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు గారు కోదాడ బస్ స్టేషన్ నందు పర్యవేక్షించారు. మీరు ఎక్కడ నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు? మీరు ప్రతి నెల ఎన్నిసార్లు ప్రయాణిస్తారు? ఆ రూట్లో బస్సుల కొరత ఉందా? ఎలాంటి రకమైన బస్సులు కావాలి? ఏ సమయానికి కావాలి? బస్సు పాసులు కావాలంటే ఏ పద్ధతిలో కావాలి? ఇలా పలు రకాల అంశాలతో చరవాణిలో పొందుపరిచిన ప్రశ్నావళి ప్రకారం అభిప్రాయాలను సేకరిస్తుంది. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ %ూ%. నాగ శ్రీ , సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ

లోకేశ్వరం, ఏప్రిల్ 02 (నిజం చెబుతాం ) లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామం లో బుధవారం తెల్ల రేషన్ కార్డ్ ఉన్న వారికి సన్న బియ్యం పంపిణి చేశారు.డీలర్లు శంకర్ గౌడ్, భోజరం సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో భోజన్న, శంకర్ రెడ్డి,నగేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

